Published from Eluru

RNI.NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో శారీరక- మానసిక ఆరోగ్యానికి మార్గం యోగా

ఏలూరు ELURU

సంపుటి:01 | సంచిక:167 | ఆదివారం | జూన్ 22, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.167 | Sunday | 22 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

రెండు శరీరాల మధ్య వ్యామోహమా ...కామమా.. సహజీవనం కూడా ప్రేమంటారా... ఓ వివాహిత..

మరో అవివాహితుడితో ఉంటే ప్రేమేనా..



# ప్రేమ రెండక్షరాల పదమా..?


**తాళి కట్టిన వాడున్నగానే ఇంకొకరితో తిరుగుతుంటే... అరవై ఏళ్ల వృద్ధుడుని కూడా ప్రేమలో దింపి.. ఈ ప్రేమముసుగు పైసల కోసమా...పేరు కొసమా.. పెళ్లై పిల్లలు ఉన్నా...బజారు కెక్కితే ప్రేమేనా... ఇదేనా లైలా మజ్ను చేసింది.. ప్రేమ ముసుగులో పాడుపనులు చేసిన ప్రేమేనా.. ప్రేమపేరుతో ఎన్ని తాళి బొట్లు కట్టుకోవచ్చా.. కన్న తల్లిదండ్రులే కొంపలు కూలుస్తుంటే... వీరేమి తల్లిదండ్రులు... ఇదేమి కాపురాలు.. నాటి ద్రౌపది కి మించి చేస్తున్న నేటి ద్రౌపదెవరు...? ఏది ప్రేమ..ఎవరిది వ్యామోహం... ఎవరిది కామం...**

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

కామాతురాణాం నభయం నలజ్జ అన్నారు పెద్దలు...కామంతో కళ్లు మూసుకుపోయిన వాడికి సిగ్గు లజ్జ ఉండదన్నది అర్థం..ఇలాంటి పనులు చేసే వాళ్ళు ప్రేమ అనే ముసుగులో చేస్తున్న అరాచకాలకు ఎన్నో కుటుంబాలు బలైపోతున్నాయి. లైల మజ్ను లను ఇప్పటికి గొప్ప ప్రేమికులు గా ఆరాధిస్తారు.అయితే ప్రేమలో ఉన్న గొప్పతనం ఆ మాధుర్యాన్ని వీధి కుక్కలుగా తిరిగే వారు కూడా అన్వయించుకుని చెలామణి అవుతుంటే నవ్విపోతుంది ఈ సమాజం.రెండు శరీరాల మధ్య ఉన్న కామాన్ని వ్యామోహాన్ని కూడా ప్రేమ అనే ముసుగు వేసుకుని బజారు పాలు చేస్తుంటే సిగ్గుతో చస్తుంది ఈ సమాజం.భార్య పిల్లలు ఉన్నా ఇంకో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని పట్టుబడితే ,అదే మహిళ ప్రేమ పేరుతో ఇంకొకడితో సహజీవనం చేస్తూ పట్టు బడితే దానికి ప్రేమ అనే అర్థం పలుకుతూ సిగ్గు విడిచి బ్రతుకున్నా కొంతమంది వెధవలను చూసి పక్కున నవ్వుతోంది ఈ లోకం. ఓ వివాహిత తనకు పెళ్లిఒకసారి మాత్రమే అధికారకంగా అయ్యి పిల్లలు ఉన్నా భర్తని నిర్లక్ష్యం చేసి కారులో షికార్లు చేస్తూ ఇంకో వాడితో సహజీవనం చేస్తుంటే... ఆ వివాహిత ఇంట్లో వారే అనేక పెళ్లిళ్లు చేయడానికి సిద్ధమై ఎంతటి పాడు పనులు చేసిన సరే అంటుంటే ఈ వింతలు చూసి నాటి ద్రౌపది కూడా సిగ్గు పడే విధంగా పరిస్థితులు చూస్తుంటే సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోంది. ఇన్ని వెధవ పనులు చేస్తూ గొప్పలు చెబుతూ బడాయి మాటలు మాట్లాడే నీచులు కూడా ఇదంతా ప్రేమ అంటే ఇంకేమానాలో మరి అర్థం కాని పరిస్థితి. తామంతా సిద్ధాంతాలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటూ వయస్సు మించిన పనులు చేస్తూ సిగ్గు విడిచి కారులో ఒకరు, రంగానికి ఒకర్ని ఎంచుకుని చిల్లర పనులు చేస్తే కూడా దాన్ని కూడా ప్రేమే అంటారంటా ఈ పనికి మాలిన పెద్దమనిషి,అతగాడికి చప్పట్లు కొడుతున్న

మిగతా 2లో





# యోగా డే సూపర్ హిట్

**ప్రజల సహకారంతో గ్రాండ్ సక్సెస్ అయింది**
**విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించే అవకాశమిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు**
**నాడు దీపావళి వద్దంటే మానేశారు...నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు**
**రోజూ గంట పాటు యోగా చేయండి.. ఆరోగ్యం కోసం చేసే ఖర్చులు ఉండవు**
**సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థులను అభినందిస్తున్నా**
**ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి రాదు**
**రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నాం**
**విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేసిన మంత్రులు,అధికారులకు సీఎం ప్రశంస**



ప్రజాభూమిప్రతినిధి, విశాఖపట్నం :- విశాఖపట్నంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సూపర్ హిట్ అయిందని, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉదయం 6 గంటలకు యోగా చేసే ప్రదేశానికి రావాలని ఔత్సాహికులకు పిలుపునిస్తే తెల్లవారు 2 గంటల నుంచే వేదిక వద్దకు చేరుకున్నారని అన్నారు.

మిగతా 2లో



# ప్రైవేటు స్కూళ్లలో 'ఫీ'జులుం..

## చదువుకుందాం కాదు కొందాం..

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్లలో జరుగుతున్నటువంటి వ్యాపారం ఇంకెక్కడ జరగదు,ఎల్ కేజీ నుండి పదవతరగతి వరకు తరగతికి ఇంత అంటూ ఫీజు వసూ లు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజుల రూపంలో పిండుతున్నారు, స్కూళ్లు ప్రారంభమైన నాటి నుండి టై, బెల్టు, ఫంక్షన్లు అంటూ గుంజుతూనే నేడు పాఠ్యపుస్తకాలతో కూడా వ్యాపారం చేస్తున్నారు.

ఇదంతా సర్కార్కు తెలిసినా ఆయా సంస్థలు నడిపే వ్యక్తుల సైతం పార్టీలో ఉండడంవల్ల మిన్నకుండిపోతున్నారు, ఫీ... జులుం చేస్తున్నే రకరకాలుగా బాదేస్తున్నారు,ఇక కార్పొరేట్ స్కూళ్లలో అయితే ఎల్కేజీ పుస్తకాలు 20,000 వరకు ఉంటున్నట్లు సమాచారం,10వ తరగతి ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు,అంత ఖరీదు చేసే పాఠ్యా పుస్తకాలు వేటితో తయారుచేస్తారో మరి, ఇక ఏసీ తరగతి గదులకు ఒక ఫీజు,నార్మల్ తరగతి గదులకు ఒక ఫీజు అంటూ వసూలు చేస్తున్నారు".

దీంతో తల్లిదండ్రుల పుస్తకాలు ధరలు, ఈ ఫీజులు ధరలు చూసి బెంబేలు ఎత్తిపో తున్నా కన్న బిడ్డలు భవిష్యత్తు కోసం తప్పక అనేక తిప్పలు పడినా అప్పులు చేసి మరి కడుతున్నారు, ఏదేమైనాప్పటికీ చదువుకుందాం నుండి చదువుకొందాం అనే కాలంలోకి వచ్చేసాం .

మరిన్ని వివరాలు వచ్చే సంచికలో

మత్తెబాబి, ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్ ఏలూరు నుంచి

# 'మోదీ నినాదాలు ఇవ్వడంలో మాస్టర్..పరిష్కారాలు చూపడంలో కాదు' :రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ:నినాదాలివ్వడంలో ప్రధాని మోదీ ఆరితేరారని, కానీ దేశ సమస్యలకు పరిష్కారాలను వెతకడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. 'మేకిన్ ఇండియా' నినాదంతో మోదీ ఊదరగొడుతున్నా, దేశంలో తయారీ రంగం కార్యకలాపాలు రికార్డు కనిష్ఠానికి పతనమయ్యాయని, దేశం లో నిరుద్యోగం రేటు పెరిగిపోయిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం



వాటా 14 శాతానికి పరిమితమైందని, 2014 నుంచి ఇంత కనిష్ఠానికి పతనం కావడం దారుణమని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన మేకిన్ ఇండియా నినాదంతో తయారీ రంగంలో పెద్దగా పురోగతి జరగలేదని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశంలో ఓ వైపు నిరుద్యోగ రేటు పెరుగుతుంటే, మరోవైపు చైనా నుంచి దిగుమతులు రెట్టింపు అవుతున్నాయన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రధాని మోదీ నినాదాలను కట్టిపెట్టి, సమస్యలకు అసలైన పరిష్కారాలను వెతకడాన్ని ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈమేరకు శనివారం 'ఎక్స్'' వేదికగా రాహుల్‌గాంధీ ఒక పోస్ట్ పెట్టారు.

మిగతా 2లో



# యుద్ధంలోకి అమెరికా వస్తే అందరికీ ప్రమాదకరమే!: ఇరాన్

న్యూఢిల్లీ:ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు అమెరికా కూడా సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యుద్ధం విషయంలో జోక్యం చేసుకోవాలా లేదా అన్న అంశంపై రెండు రోజుల్లో నిర్ణయం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటిస్తారని శ్వేతసౌధం ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

# హామీల అమలుపై చంద్రబాబు సమాధానం చెప్పాల్సిందే

## మండిపడ్డ సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: ఎన్నికలకు ముందు ప్రతి కుటుంబానికి వారి కుటుంబసభ్యుల పేరుతో పథకాల ద్వారా ఎంతెంత మొత్తం ఇస్తారో హామీ ఇస్తూ సంతకాలు చేసి ఇచ్చిన బాండ్‌లపై చంద్రబాబు ఖచ్చితంగా ప్రజలకు సమాధానం చెప్పాలని వైయస్ఆ ర్‌సీపీ రాష్ట్ర సమన్వయ కర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దీనిపై వైయస్ఆర్సీసీ అధ్యక్షుడు వైయస్ జగన్ ప్రశ్నిస్తే, సీఎం చంద్రబాబు తాటతీస్తానంటూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఇచ్చిన అధికా రంతో సీఎంగా ఉన్న తాను ప్రజలకు జవాబుదారీననే విషయాన్ని చంద్రబాబు మరిచిపోయారా అని మండిపడ్డారు. ఇంకా ఆయనే మన్నారంటే.. .వైయస్ జగన్ ఇటీ వల మీడియా సమావేశంలో ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు వేశారు. అన్ని ఆధారాలతో సహా మాట్లాడారు. వాటికి బదులివ్వకుండా సినిమా డైలాగ్‌కు సంబంధించిన రప్పా...రప్పా అనే అంశంపై మాత్రం స్పందించారు. తనను ప్రజలు మాత్రమే అడగాలి, వైయస్ఆర్‌సీపీ అడిగితే తాట తీస్తాను అని చంద్రబాబు మాట్లాడారు. చంద్రబాబును ప్రజలు వచ్చి అడిగేందుకు అవకాశం కల్పిస్తారా? మీరు చేయని వాటిని ప్రతిపక్షం తన బాధ్యతగా అడుగుతుంది. దానికి సమాధానం చెప్పాలిన బాధ్యత చంద్రబా బుకు లేదా? అంతేకానీ తాట తీస్తానంటూ ఎలా మాట్లాడతారు? అంతకు ముందు భూస్థాపితం చేస్తానంటూ బెదిరించారు. వైయస్ జగన్ ప్రశ్నలకు చంద్రబాబు వద్ద సమాధానాలు లేవు. ఎన్నికలు ముందు ఇంటింటికి వెళ్ళి మూడు రకాలుగా మోసం చేశారు. సంతకం, డేట్‌తో సహా ఒక బాండ్ రూపంలో ప్రజలకు తన హామీల పై పత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ' పేరుతో ఓటర్ల ఇంటికి వెళ్ళి వారి పేరుతో డిజిటల్ సంతకాలు పెట్టి మరీ గ్యారెంటీ పత్రాలను అందించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## హామీల అమలుపై చంద్రబాబు సమాధానం చెప్పాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ఇందులో ఆ ఇంట్లోని కుటుంబసభ్యులు ఎంత మంది, వారిలో ఎవరెవరికి ఏఏ స్కీంలు వస్తాయి, అయిదేళ్ళలో వారికి అందించే మొత్తం ఎంత అనే వివరాలతో సహా పత్రాలను అందించారు. ఓటర్లకు ఈ మేరకు క్యూఆర్ కోడ్‌తో సహా ఉన్న కార్డులను కూడా అందించారు. వీటిని చూపించి ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన బాండ్‌ల్లోనే జూన్ 2024 నుంచి ఈ అన్ని పథకాలు వర్తిస్తాయి, ఆ సొమ్ము అందచేస్తామని గ్యారెంటీ ఇచ్చారు, ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత వైయస్ఆర్‌సీపీ అమలు చేసిన పథకాలను కూడా అర్థాంతరంగా ఎందుకు నిలిపి వేశారని అడిగారు. చంద్రబాబు హామీల అమలుపై సమాధానం చెప్పలేక, లేని స్కామ్‌లను సృష్టించి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారు. దానిలో భాగంగానే లిక్కర్ స్కామ్ అనే బేతాళకథను సృష్టించారు. 371 కోట్ల పేజీల డేటాను డిలీట్ చేశారని, అయినా కూడా మేం సమాచారం సేకరించామని చెప్పుకున్నారు. చంద్రబాబు తన అనుకూల మీడియాలో తన పాలనను గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు.

# సంపాదకీయం

## సైబర్ సెక్యూరిటీ.. ఎవరికీ భద్రత లేదా?




స్మార్ట్‌ఫోన్... నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేని పరిస్థితి. ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయినట్లు భావిస్తున్నారు.

అయితే, ఈ ఫోన్ భద్రత గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు అనేది ఒక పెద్ద ప్రశ్న. చాలామంది డేటా డిలీట్ చేస్తే ఏమీ కాదని భావిస్తారు, కానీ ఫోన్ ఐపీ అడ్రస్ ద్వారా మొత్తం సమాచారాన్ని తిరిగి పొందవచ్చని వారికి తెలియదు.ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక కమ్యూనికేషన్ పరికరం మాత్రమే కాదు. అది బ్యాంకింగ్, సోషల్ మీడియా, షాపింగ్, ఆరోగ్యం, వినోదం, చదువు వంటి అనేక విభాగాలకు ద్వారంగా మారింది. ఉదయం కళ్ళు తెరిచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన చేతిలోనే ఉండే ఈ డివైస్ మన వ్యక్తిగత డేటా అంతటినీ అందులో భద్రపరిచినట్టు ఉంటుంది. కానీ దీనికి నిజంగా భద్రత ఉందా? అన్నదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఒక్క సామాన్యుడి ఫోన్ మాత్రమే కాదు; దేశాధినేతల ఫోన్‌లు కూడా సురక్షితంగా లేవన్న వాస్తవం తేలింది. పలు ఇంటర్నేషనల్ ఇన్వెస్టిగేషన్స్ ద్వారా ప్రముఖ రాజకీయ నాయకుల, ప్రముఖ వ్యాపారవేత్తల, జర్నలిస్టుల ఫోన్‌లు కూడా పేగసస్ వంటి స్పైవేర్ సాయంతో హ్యాక్ చేయబడ్డట్లు వెల్లడయ్యాయి. సామాన్యుడి ఫోన్ నుంచి దేశ అత్యంత కీలక నేత ఫోన్ వరకు ప్రమాదంలోనే ఉన్నాయి."మన డేటాతో వాళ్లకి ఏమి చేస్తారు?" అనే ప్రశ్న చాలామంది అడుగుతారు. కానీ డేటా అనేది 21వ శతాబ్దపు పెట్రోల్. ఒక్క వ్యక్తి డేటా కాదు; లక్షల మంది డేటా గుంపులుగా డార్క్ నెట్‌లో అమ్ముడవుతున్నాయి. వ్యక్తిగత ప్రొఫైల్‌లు, కాంటాక్ట్‌లు, ఫోటోలు, మెసేజ్‌లు, లోకేషన్, ఫైనాన్షియల్ డీటెయిల్స్, బ్రౌజింగ్ హిస్టరీ.. ఇవన్నీ డేటా బ్రోకర్లు కొనుగోలు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఉగ్రవాద సంస్థలు, విదేశీ గూఢచార సంస్థలు, హ్యాకర్ గుంపులు వీటిని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఒక్క 2023 సంవత్సరంలోనే 1.8 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత డేటా హ్యాక్‌కు గురైంది. గడచిన 20 ఏళ్లలో 10 సార్లు దేశవ్యాప్తంగా డేటా చోరీలు చోటు చేసుకున్నాయి. అమెరికా తర్వాత భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది డేటా లీకేజీల్లో. భారత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థల, ప్రైవేట్ సంస్థల సర్వర్‌లు, ఫోన్‌లు, కంప్యూటర్‌లు ఎన్నో సైబర్ దాడులకు గురయ్యాయిచిన్న కాఫీ షాపుల్లో, మాల్స్‌లో ఉచిత వైఫై అందుబాటులో ఉంటుంది. కానీ ఇవి ఎక్కువగా సైబర్ నేరగాళ్ల ముప్పులో ఉంటాయి. అన్‌సెక్యూర్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా పాస్వర్డ్‌లు, బ్యాంక్ డీటెయిల్స్ లాంటి సున్నితమైన సమాచారం లీకవుతుంది.

ఇదే విధంగా పబ్లిక్ కంప్యూటర్లు, షేర్డ్ ల్యాప్‌టాప్‌లు కూడా ప్రమాదమే.బ్లూటూత్ ఓపెన్‌గా ఉంటే అవతలి డివైస్‌లు కనెక్ట్ చేసి డేటా కొల్లగొట్టవచ్చు. వాట్సాప్ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉన్నప్పటికీ ఫోన్ ఫిజికల్ యాక్సెస్ దొరికితే చాట్‌లు చూసే అవకాశం ఉంది. అలాగే వాట్సాప్ బ్యాకప్‌లు గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్‌లో ఉంటాయి; ఇవి ఎన్‌క్ర ్షిప్షన్ లేకుండా ఉండటంతో ప్రమాదం ఇంకాస్త పెరుగుతుంది.టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2FA) తప్పనిసరిగా పాటించాలి. నకిలీ లింక్స్‌పై క్లిక్ చేయకండి. పబ్లిక్ వైఫైలో బ్యాంకింగ్ చేయవద్దు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించండి. పాస్‌వర్డ్స్‌ను తరచూ మార్చండి. బ్లూటూత్, వైఫై అనవసరంగా ఆన్ పెట్టవద్దు. క్లౌడ్ బ్యాకప్‌లు ఎన్‌క్రిప్ట్ చేయండి దీనివల్ల డేటా సురక్షిగా ఉంటుంది. డేటా అనేది నేడు వ్యక్తిగత ఆస్తి. ఇంటికి తాళం వేస్తాం, కారుకు సెక్యూరిటీ అలారమ్ పెడతాం... కానీ ఫోన్‌కు లేదా కంప్యూటర్‌కు ఎందుకు భద్రత అవసరం లేదు అని అనుకోవడం పెద్ద పొరపాటు. ప్రతి ఒక్కరూ సైబర్ హైజిన్ పాటించకపోతే, డేటా దోపిడీకి గురయ్యే అవకాశం మరింత పెరుగుతుంది. "మనకేం జరుగదు" అనే అపోహ వదిలి, ప్రతిసారి జాగ్రత్త పడటం ప్రారంభించాలి.

# యోగా డే సూపర్ హిట్

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం నిర్వహణకు ప్రకృతి సహకరించడంతో పాటు వరుణదేవుడు కూడా కరుణించాడని తెలిపారు. యోగా చేయాలనుకున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్‌తో వచ్చారని వెల్లడించారు. ఒకే వేదిక వద్ద 3 లక్షల మందికి పైగా యోగా చేయటం, 22,122 మంది గిరజన విద్యార్థులు 108 నిమిషాల పాటు చేసిన సూర్య నమస్కారాలతో రెండు గిన్నీస్ రికార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించామని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అనంతరం విశాఖపట్నం కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...''యోగా డే లో పాల్గొనేందుకు 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 20 లక్షల మందికి ధృవపత్రాలు ఇవ్వాలనుకున్నాం కానీ 1.80 లక్షల దాకా సర్టిఫికేట్లు తీసుకుంటున్నారు. యోగా పట్ల ప్రజల్లో అవగాహన లేకపోయినా, లాభం లేదని భావించినా కార్యక్రమానికి రారు. యోగాతో ఉపయోగం ఉందని భావించటం వల్లే తెల్లవారు ఝామున 2 గంటల నుంచి రావడం ప్రారంభించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ చేసిన కృషి ఫలించింది. 170 దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. ఇవాళ ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వామ్యయ్యారు. యోగా కొందరిది కాదు..అందరిదీ. యోగా ప్రతీ ఒక్కరికీ అవసరమే అనే భావనను ప్రధాని మోదీ తీసుకొచ్చారు.' అని సీఎం చంద్రబాబు కొనియాడారు. నాడు దీపావళి వద్దంటే మానేశారు...నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి మంత్రులంతా బాగా పనిచేశారని సీఎం ప్రశంసించారు. ''అధికార యంత్రాంగం, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో చిన్నపాటి ఇబ్బంది కూడా రాకుండా ఏర్పాట్లు చేశారు. టెక్నాలజీ ఉపయోగించి, కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించారు. ప్రజాప్రతినిధులు సంఘీభావంగా పని చేశారు. విశాఖపట్నం అంటే నాకు అమితమైన అభిమానం. విశాఖ కలెక్టరేట్ తో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇక్కడే ఉన్నాను. తుఫాన్ ధాటికి చెట్లన్నీ పడిపోయి అప్పుడు నగరం కళావిహీనంగా మారింది. ఆ సమయంలో 11 రోజుల పాటు ఇక్కడే ఉండి సాధారణ స్థితికి తీసుకొచ్చాను. ఇలాంటి సమయాల్లో ప్రజలు బాధలో ఉండి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉంటారని, చంద్రబాబు ఆదుకుంటారు అనే నమ్మకంతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని.. తాను రెండు సార్లు సీఎంగా పనిచేసినా ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని గతంలో ప్రధాని మోదీ నాతో అన్న మాటలు జీవితంలో మర్చిపోలేను. దీపావళి రోజున టపాసులు కాల్చ వద్దని పిలుపునిస్తే ఒక్క టపాసు కూడా విశాఖలో పేలలేదు. యోగాలో పాల్గొనాలని నిన్న పిలుపునిస్తే అర్ధరాత్రి 2 గంటల నుంచే వచ్చేశారు. నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దీపావళి చేయొద్దంటే మానేశారు. ఇవాళ యోగాడే కి రావాలని విజ్ఞప్తి చేస్తే తరలి వచ్చారు.' అని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులను అభినందిస్తున్నా22,122 మంది 108 నిమిషాల పాటు సామూహికంగా సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ''రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టాం. 100 పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలనుకుంటే 101 చోట్ల నిర్వహించాం. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నీస్ రికార్డ్ సాధిస్తే...నేడు 3 లక్షలమంది పైచిలుకు మందితో యోగా డే నిర్వహించాం. రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా సాధన చేశారు. మొత్తంగా 2.17 కోట్ల మంది పాల్గొన్నారు. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు తయారయ్యారు. కేంద్రం కూడా ప్రమోట్ చేసేందుకు 5 లక్షల టీ షర్టులు, మ్యాట్లు 5 లక్షలు రాష్ట్రానికి పంపించింది. మంచి కార్యక్రమాన్ని 30 రోజుల పాటు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినందుకు మీడియా ప్రతినిధులను అభినందిస్తున్నాను. యోగాడే స్ఫూర్తిగా విశాఖపట్నం డిక్లరేషన్ తీసుకొస్తాం. యోగా ఒక గేమ్ ఛేంజర్ అవుతుంది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఈ ఏడాది ఆరోగ్య శాఖకు రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.5 వేలకోట్లకు పైగా ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవకు ఖర్చు చేస్తున్నాం.' అని సీఎం అన్నారు. ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే అవసరం లేదు'ప్రస్తుతం రసాయనాలు ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నామని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన పంజాబ్ రాష్ట్రం వ్యవసాయంలో ఎక్కువ పురుగుమందులు వాడటంతో క్యాన్సర్ రోగులు పెరిగి ప్రతిరోజూ ఢిల్లీకి వైద్యం కోసం ప్రత్యేక రైలులో వస్తున్నారని అన్నారు. ''కాలు విరిగినా, గుండె ఆపరేషన్ చేయించినా శరీరం డ్యామేజ్ అవుతుంది. అందుకే రోజులో ఒక గంట పాటు మీ కోసం యోగా చేయండి. మీ కుటుంబానికి, రాష్ట్రానికి కూడా భారం కాకుండా ఉంటారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఇంట్లో వారికి అది భారం అవుతుంది. సమాజంలో అంతా ఆరోగ్యంగా ఉంటే ప్రభుత్వం కూడా ప్రజారోగ్యంపై ఎక్కువ వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. యోగా ను ప్రోత్సహించేలా కార్యాచరణ చేపడతాం. వైద్యారోగ్యం, వ్యవసాయ రంగాల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి సంబంధించి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారుచేస్తున్నాం. యోగా, నేచురోపతి గేమ్ ఛేంజర్ అవుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, నేచరల్ ఫార్మింగ్ ద్వారా ప్రకృతిని కాపాడవచ్చు. యోగాపై నేను, డిప్యూటీ పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుని కార్యక్రమాన్ని పర్యవేక్షించాం. కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రధాని కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా జీవితంలో ఉపయోపడుతుందని ప్రజలు నమ్ముతున్నారు. ఆయిల్ వాడకం, ఉప్పు తినడం తగ్గించాలి. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు.' అని ముఖ్యమంత్రి వివరించారు. పనిగట్టుకుని టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నాభారతదేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, సంస్కరణలు రాకుండా ఉంటే కొత్త ఆలోచనలు వచ్చేవి కావని ముఖ్యమంత్రి అన్నారు. 1995లో సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు. ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భారతీయులు ఎదిగారని అన్నారు.'' రాజకీయ నేతగా అప్పుడు, ఇప్పుడూ సాంకేతిక పరిజ్ఞాన్ని ప్రోత్సహిస్తున్నాను. టెక్నాలజీని అర్థం చేసుకోవడంలో ప్రధాని మోదీని మించినవారు లేరు. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ అంటే చాలామందికి అర్థం కావడం లేదు. ప్రపంచ దేశాల్లో ఉన్న భారత సంతతి వారే తలసరి ఆదాయంలో ఆయా దేశాల వారికంటే ముందున్నారు. మంచి విజ్ఞానం, ఆలోచనలు ఉన్న అధికారులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు సాధించొచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నాం'విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజలందరి సెంటిమెంట్ అని దానిని కూటమి ప్రభుత్వం కాపాడిందని సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పోలవరం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమానంగా ఉండేలా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ''విశాఖకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ సంస్థలు కూడా వస్తున్నాయి. రాయలసీమలో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేవారికి అదనంగా ప్రోత్సహకాలు కూడా ఇస్తామని ప్రకటించాం. విశాఖపట్నానికి చాలా భవిష్యత్ ఉంది. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలతో కలిపి ఎకనమిక్ కారిడార్‌గా ఏర్పాటు చేస్తాం. విశాఖ నగరం మరో ముంబైలాగా తయారు అవుతుంది. తిరుపతి కేంద్రంగా రాయలసీమను, అమరావతి కేంద్రంగా అక్కడి జిల్లాలను అభివృద్ధి చేస్తాం. ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు పెట్టాం. 7 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించాం. ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి కేబినెట్, ఎస్ఐపీబీ సమావేశాలు ఉంటాయి. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. దీని ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. యువతకు ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

## ప్రేమ రెండక్షరాల పదమా...?

మొదటిపేజీ తరువాయి

సిగ్గులేని వానర సైన్యాన్ని ఏమనాలో ఇంకేమనాలో అర్థం కాని పరిస్థితి. కేవలం డబ్బుకోసం గబ్బు పనులు చేస్తూ సంసారాల ముసుగులో చేస్తున్న పనులు అనేకం వెల్లడి ఆయ్యి పోలీసు కేసులు కూడా నమోదు కాబడి సమాజం సిగ్గుపడేలా ఉంది.మోసపోయిన, ప్రాణాలు పోయిన కుటుంబాలు ఈ నకిలీ మాయగాళ్ల, మాయలేడీ ల వ్యవవహారం పోలీసులకు కూడా సవాల్ గా మారుతుంది.పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి విచ్చలవిడిగా భరి తెగించి తిరుగుతూ కూడా ప్రేమ అనే పవిత్రమైన అర్థాన్ని కించ పరిచే విదంగా ప్రవర్తిస్తున్న ఈ సిగ్గులేని జనాన్ని కూడా పెద్ద మనుషులుగా చూడడం వల్లే లోకం తెలియని ఎంతో మంది ప్రేమ అనే ముసుగులో వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు నేటి యువతరం. పైన చెప్పుకున్న సంఘటనలు కేవలం కొన్ని మాత్రమే ఇంకా బోలెడు ఉన్నాయి...ఇప్పటికయినా ప్రేమ అనే పదానికి నిజ మైన అర్థం తెలుసుకుని మనుగడ సాగిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నారు సమాజ శ్రేయస్సు కోరే పెద్దలు.

## యుద్ధంలోకి అమెరికా వస్తే అందరికీ ప్రమాదకరమే!: ఇరాన్

మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అమెరికా చురుకుగా పాల్గొంటే అది అందరికీ చాలా చాలా ప్రమాదకరమని ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌తో అమెరికా జట్టుకడితే కేవలం ఇరాన్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచి ఉన్నట్లేనని అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా సైనిక ప్రమేయాన్ని తూకం వేస్తున్నారని ఆరోపించారు. అది చాలా దురదృష్టకరమని చెప్పారు. ఇజ్రాయెల్ దాడి చేస్తూనే ఉండగా టెహ్రాన్‌కు అమెరికాతో చర్చలు జరపడంలో తమకు ఆసక్తి లేదని పేర్కొన్నారు.

యూరోపియన్ మంత్రులతో చర్చలు

అయితే ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి తీసుకోవాల్సిన దౌత్యపరమైన నిర్ణయాలపై చర్చలు జరిపేందుకు యూరోపియన్ విదేశాంగ మంత్రులతో అరాఘ్చీ ఇటీవల చర్చలు జరిపారు. వాటిలో ఎలాంటి పురోగతి సాధించలేదని సమాచారం. చర్చలు అనంతరం మీడియాతో మాట్లాడారు అరాఘ్చీ. త్వరలో మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

ఇరాన్ పాలనను అస్థిరపరచడానికి!

కాగా, ఇరాన్‌లో జరుగుతున్న అణ్వాయుధాలు తయారీ ఆపడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతోంది. టెహ్రాన్‌లోని అణుస్థావరాతో తమకు ముప్పు పొంచి ఉండడం వల్లే దాడులు చేస్తున్నామని చెబుతోంది. ఇరాన్ పాలనను అస్థిరపరచడానికి దాడులను మరింత తీవ్రతరం చేస్తున్నామని అంటోంది. ఇరాన్ ప్రభుత్వ కేంద్రాలు, సంస్థలు, మౌలిక సదుపాయాలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకోవాలని ఆదేశాలు ఇస్తోంది.

క్షిపణులతో విరుచుకుపడుతున్న ఇరాన్

ప్రతిగా ఇరాన్ కూడా దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. దీంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరుగుతోంది. ఇప్పుడు అమెరికా కూడా యుద్ధంలో పాల్గొంటే పరిస్థితులు మరింత తీవ్రమవ్వనున్నాయి. ఆ విషయాన్నే ఇప్పుడు ఇరాన్ మంత్రి అరాఘ్చీ చెబుతున్నారు.

## 'మోదీ నినాదాలు ఇవ్వడంలో మాస్టర్..పరిష్కారాలు చూపడంలో కాదు'

మొదటిపేజీ తరువాయి

తన 'ఎక్స్' పోస్ట్‌లో ఒక వీడియోను రాహుల్‌గాంధీ జతపరిచారు. దిల్లీలోని నెహ్రూ ప్లేస్‌లో సెల్‌ఫోన్ రిపేరింగ్ దుకాణాన్ని నడుపుతున్న శివమ్, సైఫ్‌లతో ఆయన చిట్‌చాట్ జరిపిన వివరాలు అందులో ఉన్నాయి. సెల్‌ఫోన్ల పరికరాలు, విడిభాగాల విభాగంలో చైనా బాగా పట్టు సాధించిందని శివమ్, సైఫ్ వివరించారు.

తాము నిత్యం వాటినే వాడుతుంటామన్నారు. అవి భారత్‌లోనే తయారైతే ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు ధర ఇంకా తగ్గుతుందన్నారు. శివమ్, సైఫ్ లాంటి నిపుణులైన యువతే భారతదేశ భవిష్యత్తు అని, అలాంటి వారికి ప్రభుత్వం వైపు నుంచి మద్దతు లభించాలని రాహుల్‌గాంధీ చెప్పారు. శివమ్, సైఫ్‌లను చూశాక నిజమేంటో తనకు కళ్లెదుట కనిపించిందని, మనం సెల్‌ఫోన్లను అసెంబుల్ చేస్తున్నాం, దిగుమతి చేసుకుంటున్నాం, కానీ తయారు చేయడం లేదు. దీనివల్లే చైనాకు లాభాలు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

చివరకు పీఎల్ఐ స్కీంను కూడా ఆపేశారు

ప్రధాని మోదీ వద్ద కొత్త ఐడియాలేం లేవని, భారత పరిశ్రమల పురోగతిని ఆయన గాలికొదిలేశారని రాహుల్ ధ్వజమెత్తారు. చడీచప్పుడు కాకుండా కీలకమైన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీంను కూడా కేంద్రం ఆపేసిందన్నారు. భారత తయారీ రంగానికి దన్నుగా నిలిచేందుకు నిజాయితీతో పెద్దఎత్తున సంస్కరణలు చేయాలని, వాటికి ఆర్థిక చేయూతను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారత్‌లో తయారీ రంగ పరిశ్రమల ఏర్పాటు జరగనన్ని నాళ్లు, ఇతర దేశాల నుంచి కొంటూనే ఉండాల్సి వస్తుందన్నారు. ఇతర దేశాలకు మార్కెట్‌గా భారత్ నిలిచే ట్రెండ్‌ను ఇక ఆపాల్సిన అవసరం ఉందని రాహుల్ అభిప్రాయపడ్డారు. ఇకనైనా భారత ప్రభుత్వం మేల్కొనాలన్నారు.

మేడిన్ ఇండియాకు, అసెంబుల్డ్ ఇన్ ఇండియాకు తేడా ఉంది!

మేడిన్ ఇండియాకు, అసెంబుల్డ్ ఇన్ ఇండియాకు తేడా ఉందని రాహుల్‌గాంధీ అన్నారు. ప్రపంచ ఎలక్ట్రానిక్ మార్కెట్‌గా చైనా మారిపోయిందన్నారు. ఇప్పుడు మరో ఎలక్ట్రానిక్ మార్కెటే కనిపించని పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లో యాపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్ జరుగుతున్నా, దాని వల్ల దేశంలోని అతికొద్ది వ్యాపార సంస్థల చేతుల్లోకి డబ్బు వెళ్తోందని ఆయన తెలిపారు. ఐఫోన్ల అసెంబ్లింగ్ కంటే వాటి తయారీకి భారత్ ప్రాధాన్యత ఇస్తే మంచిదన్నారు. మొబైల్ ఫోన్ల విడిభాగాలు, మదర్‌బోర్డ్‌ల తయారీ కూడా దేశంలోనే జరగాలని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. వాటిని తయారు చేసే నైపుణ్యం కలిగిన మానవ వనరులు భారత్‌లోనూ ఉన్నాయన్నారు. భారతదేశంలోని కుల వ్యవస్థను రాహుల్ ప్రస్తావిస్తూ, భారతీయ సమాజం అధికారాన్ని, గౌరవాన్ని వివిధ కులాలకు కచ్చితత్వంతో ఎలా పంపిణీ చేస్తుందో మనం ప్రపంచానికి చూపించాలన్నారు. అన్ని కులాలకు సమాజంలో సముచిత స్థానం, అధికారంలో వాటా దక్కి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం దేశంలో కులగణన జరగాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాభూమి



# అప్పన్న భూ సమస్య పరిష్కారానికి తగిన కృషి

## సిఎం చంద్రబాబు నాయుడుని ఘనంగా సత్కరించిన గంట్ల

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సింహచలం దేవస్దానం భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పరంగా పూర్తిస్ధాయిలో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం అనంతరం సింహచలం దేవస్ధానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు యోగాంధ్ర విజయవంతం సందర్భంగా సిఎంకు ప్రత్యేక అభినందనలు తెలిపి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా సింహచలం భూ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల పంచగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ దేవాలయాల భూముల సమస్యలు సున్నితమైనవిగా పేర్కొన్నారు. అయితే సింహచలం భూములకు సంబంధించి మాత్రం ఇప్పటికే మంత్రుల కమిటీ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతుందన్నారు. వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే విశాఖ ప్రజలు ఎంతో మంచివారని, ప్రజలతో పాటు మీడియా కూడా అదే మంచితనంతో పనిచేస్తున్నారన్నారు.

## విశాఖలో 11 అంతర్జాతీయ అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న యోగ డే తెలుగు జాతి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని విశాఖ ఖ్యాతిని నలుమూలలా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ యోగ డే కి విచ్చేసిన అతిరథ మహాశయులందరికీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.

## సొంత మండలాలకు బదిలీ చేయండి బీగ్రామ సచివాలయం సర్వేలు



ప్రజా భూమి, రామచంద్రపురం

తమ న్యాయమైన సమస్యలను తీర్చాలంటూ గ్రామ సచివాలయం సర్వే ఉద్యోగులు రామచంద్రపురం మండలంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. సోమవారం నుండి పెన్ డౌన్ చేనుట్లు సర్వేర్లు సంఘం అధ్యక్షుడు మధుబాబు తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మండలంలోని రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ రేగులైజేషన్ మరియు బదిలీల ప్రక్రియ అమలు చేయు విధానంలో మాకు తీవ్ర నష్టం జరుగుతున్నది అన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన ఉద్యోగులకు సొంత మండలంలో పనిచేసే విధంగా ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేయాలన్నారు. అంతర జిల్లా బదిలీలు ఇవ్వాలి. అంతర జిల్లా బదిలీలలో మ్యూచువల్, మెడికల్, స్పౌస్, హ్యాండీక్యాప్డ్, మరియు ఇతర అంశాల బేస్ చేసుకుని బదిలీలు చేయాలన్నారు. మా న్యాయమైన సమస్యలు తీరేదాకా సోమవారం నుండి పెన్ డౌన్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## విశాఖ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా వైద్య ఆరోగ్య శాఖ తరపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా .కె వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో లో యోగాంధ్ర కార్యక్రమాన్ని జెన్ యెన్ రోడ్ , హ్యాపీ స్ట్రీట్ నందు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అధికారి డా పి. కోమల , జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీవల్లి , డా.షమ్మి కుమార్ డా .హరిచంద్ర ప్రసాద్ ,కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం ప్రధాన మంత్రి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న విశాఖపట్నం లో నిర్వహించే లైవ్ ప్రోగ్రాం ద్వార ఇక్కడ ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని లైవ్ లో నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జి జి హెచ్ సూపరింటెండెంట్ డా ., డి సి హెచ్ ఎస్ డా పద్మ , డి ఎల్ డి ఓ ఎన్ వి డి సి పి అండ్ ఫైలేరియా నర్సింగ్ స్టూడెంట్స్ అండ్ యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ సిబ్బంది , ఆషా కార్యకర్తలు,జిల్లా లో ఎమ్ ఎల్ హెచ్ పి, సిహెచ్ఓ లు పాల్గొన్నారు.మరియు జిల్లా డిఎంహెచ్వో ఆఫీస్ సిబ్బంది, అలాగే ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ గా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ లో శనివారం చార్జ్ తీసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎంసి అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



శనివారం విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొనీ, విజయవంతంగా ముగించుకొని విజయవాడకు వస్తున్న క్రమంలో రాజమండ్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు బస చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించిన ఆర్ అండ్ శాఖ జిల్లా ఉన్నతాధికారుల మంత్రినీ కలిసిన వారిలో ఆర్ అండ్ బి సూపరింటెండ్ ఇంజనీర్ జి. కాంత్, జిల్లా రోడ్లు భవనాలు అధికారి ఎస్ బి వి రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లాలో జరుగుతున్న వివిధ రోడ్ల అభివృద్ధి పనులు.. గుంతల రహిత రహదారుల మరమ్మత్తుల్లో సాధించిన పురోగతిపై, తదితర అంశాలపై ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా తమ జిల్లాకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించిన ఇరువురు నేతలు గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, తదితర అంశాలపై చర్చించడం జరిగింది

# భవిష్యత్తులో గేమ్ చేంజర్‌గా మారనున్న యోగా..నిత్య యోగ సాధనతో...ఆరోగ్యం, సంపద...

**యోగా విశిష్టత ప్రతి ఒక్కరూ ఆచరించాలి..**
**వైభవంగా సాగిన అంతర్జాతీయ యోగా వేడుకలు**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



భారత దేశ వారసత్వ సంపద అయిన యోగా భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్‌గా మారనున్నదని ఆరోగ్య సంపదకు నిత్య యోగాసనాలు ఆచరించాలని యోగాసనాల వేడుకలు ముగింపు కాదని, నిత్య యోగాసాదనకు ఆరంభమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం యోగాసనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిసిపి కె.జి.వి సరిత, మాజీ మంత్రి పీతల సుజాత, ఏపిఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తదితరులు వేలాంధిమందితో కలిసి యోగాసనాలను ఆచారించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ నెల రోజుల పాటు నగరంలోని యోగా స్ట్రీట్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బది, స్వచ్ఛంద సంస్థలు, యోగా ఆసోసియేషన్, యోగా వాకర్స్, తదితర అసోసియేషన్లు, మాజీ సైనికులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో యోగాసనాలను ఆచరించడం జరిగిందన్నారు. వారందరూ నేడు వే లా ం ది, గా తం ం లి వ చ్చి యో గా స నా లు ఆ చ రిం చ డ ం అభినందనీయమన్నారు. జిల్లాలోని 605 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 5,454 ప్రాంతాలలో 8 లక్షల 50 వేల మందికి శిక్షణ ఇచ్చి కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారంగా యోగాసనాలు ఆచరించారన్నారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. యోగాతో మానసిక ప్రశాంతత కలిగి ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ స్వర్ణాంధ్ర- 2047, వికసిత్ భారత్‌తో లక్ష్యాన్ని చేరుకుని ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత మన భారతీయులదే అని అన్నారు. ఒత్తిడిని దూరం చేసి శారీరక మానసిక ఉల్లాసానికి ప్రకృతి ప్రసాధించిన గొప్ప వరం యోగా అని అన్నారు. 45 నిమిషాల సరళ యోగాసనాలను అచరించడం వల్ల మధుమేహం, రక్తపోటు, ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చునని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గిన్నీస్ వరల్డ్ రికార్డులో అందరిని భాగస్వాములను చేస్తూ నెల రోజుల పాటు యోగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. మే 21వ నుండి ప్రతీ రోజు ఒక్కొక్క థీమ్‌లతో బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోను పర్యాటక ప్రాంతాలలోను నిర్వహించుకున్నామన్నారు. కృష్ణానదిలో వాటర్ క్రాఫ్ట్ %-% ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డులో నమోదు కావడం మన జిల్లాకు గర్వకారణమన్నారు. అందరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసిక ఉల్లాసానికి యోగా సాధ్యపడుతుందని నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు అన్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ముఖ్యంగా అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సాగిన కళాత్మక ప్రదర్శన, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను పోరాట పటిమను గుర్తుచేస్తూ నిర్వహించిన ప్రదర్శన ప్రతి ఒక్కరిలో దేశ భక్తి స్పూర్తిని నింపింది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఆర్‌డివో కె. చైతన్యలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫ్లోటింగ్ యోగాలో వరల్డ్ రికార్డు సాధించడంలో పాల్గొని ముఖ్య భూమిక నిర్వహించిన యోగాఅసోసియేష్న్ సభ్యులకు, నెల రోజుల పాటు యోగా మాసోత్సవాలలో పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు.

# శారీరక- మానసిక ఆరోగ్యానికి మార్గం యోగాలి: ప్రధాని మోదీ చొరవతో యోగాకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు

**ఒలంపిక్, కామన్ వెల్త్ క్రీడల్లో యోగాను ప్రవేశపెట్టేలా ప్రధాని చొరవ చూపాలి**
**22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేపట్టి గిన్నిస్ రికార్డు సృష్టించారు**
**యోగా డే గ్రాండ్ సక్సెస్.. సత్తా చాటారు**
**విశాఖలో నిర్వహించిన యోగాడేలో సీఎం చంద్రబాబు నాయుడు**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

: యోగా సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి చంద్రబాబు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “”దేశం, ప్రాంతం, మతం, భాషతో సంబంధం లేకుండా యోగాకు ఆమోదం లభించింది. శరీరం, మనస్సు, ఆత్మలను కలిపేందుకు యోగానే మార్గం. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది. ఒత్తిడిని అధిగమించవచ్చు, రోగనిరోధక శక్తిని పెంపొందించు కోవచ్చు. అలాగే ఆత్మవిశ్వాసం పెంచుకోవడం.. మానసిక ప్రశాంతతకు యోగా ఉపకరిస్తుంది. యోగా హింసను తగ్గిస్తుంది. శాంతిని ప్రోత్సహిస్తుంది. ఏఐతో సహా టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో యోగా మరింత విస్తృతమైంది.” అని అన్నారు.

**ప్రధాని మోదీతోనే యోగాకు గుర్తింపు**

యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోదీ కారణమని చంద్రబాబు గుర్తు చేశారు. “యోగాకు ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కల్పించినందుకు



ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రధాని మోదీ యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు. మోదీ చొరవతో మన భారతదేశ సంస్కృతి అయిన యోగాను 175కు పైగా దేశాలలో, 12 లక్షల ప్రదేశాలలో, 10 కోట్ల మందికి పైగా ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారు.” అని చంద్రబాబు అన్నారు.

యోగాంధ్ర – ఒక చారిత్రక విజయం

ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని కల్పించి, విశాఖకు వచ్చి యోగా డేలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. “ప్రధాని మోదీ విజన్‌తో స్ఫూర్తి పొంది, ఏపీలో ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రచారాన్ని నిర్వహించాం. విశాఖపట్నంలో ఒకే ప్రదేశంలో 3 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. 1.70 కోట్ల మందికి ధృవపత్రాలు జారీ చేశాం. శుక్రవారం 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం మనకు గర్వకారణం.” అని చంద్రబాబు పేర్కొన్నారు.

**విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 – వన్ ఎర్త్ – వన్ హెల్త్**

యోగా వల్ల సంతోషకరమైన సమాజం ఏర్పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా




“విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ప్రణాళికను అనుసరించి అభివృద్ధి, సంక్షేమాలను సాధించడంతో పాటు హెల్తీ వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడమే లక్ష్యం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం వల్లే యోగా, ప్రకృతి చికిత్స, ఆయుర్వేదం, గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, ప్రకృతి వ్యవసాయం వంటి వాటి పునరుద్ధరణ సాధ్యమైంది. ఏపీలో నెల రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. “ఇక్కడికి వచ్చిన వారితో పాటు.. యోగాడేలో పాల్గొన్న వారంతా చారిత్రాత్మకమైన కార్యక్రమంలో పాల్గొన్నట్టే. తెలుగు ప్రజలు 30 రోజుల పాటు ఒక దీక్షలా, ఒక ఉద్యమంలా యోగా కార్యక్రమాల్లో భాగస్వాముల య్యారు. సత్తా చాటారు. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని ఆచరించి, జీవన విధానంగా మార్చుకుని అందర్లో చైతన్యం తీసుకువస్తూ...తెలుగు జాతి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలంకారీ శాలువాతో సన్మానించి.. లక్ష్మీ నరసింహస్వామి జ్ఞాపికను అందచేశారు.

# జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో పదివేల 70 మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం

## జిల్లా సహకార అధికారి ఎం వెంకటరమణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సహకార స్ఫూర్తితో, స్వర్ణ ఆంధ్ర లక్ష్యం గా గౌరవ ముఖ్యమంత్రి సహకార శాఖ కమిషినర్ జిల్లా కలక్టర్ ఆదేశానుసారం, జిల్లా సహకార అధికారి యం. వెంకటరమణ ఆద్వర్యములో తూర్పుగోదావరి జిల్లాలోని, అన్ని సహకార శాఖ కార్యలయములందు మరియు 107 ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘముల ద్వారా ది. 21 తేదిన జిల్లా వ్యాప్తంగా 10,700 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టటం ద్వారా దిగ్విజయంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమమునకు కావలసిన మొక్కలు జిల్లా ఆటవి శాఖ వారు ఉచితంగా పంపిణి చేసి ఉన్నారు. ఉదయం 6 గంటలకు జిల్లా లోని సహకార ఉద్యోగులు, మరియు




సహకార సంఘముల సిబ్బంది యోగాంధ్ర కార్యక్రమములో పాల్గొన్న తర్వాత స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణం కోసం మొక్కలు నాటి వాటి తీసుకుని అవి సక్రమంగా పెరిగేలా వాటి సంరక్షణ కోసం తగుచర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమము నకు సహకరించిన తూర్పుగోదావరి జిల్లాలోని సహకార శాఖ సిబ్బందికి మరియు ఆటవి శాఖ వారికి జిల్లా సహకార అధికారి వారు ధన్యవాదాలు తెలిపినారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు పయనిద్దాం : కలెక్టర్ పి.ప్రశాంతి

**పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం**
**ఎమ్మెల్సీ సోమువీర్రాజు**
**నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

అధిక ఉష్ణోగ్రతలు నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని , వాటిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏ కె సి డిగ్రీ కళాశాల సమీపంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాను కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న ధృఢ సంకల్పంతో ముందుకువెళుతున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంధ్ర నిర్మాణ క్రమంలో ఈ-వ్యర్థాలను (ఎలక్ట్రానిక్) సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే లెడ్ వంటి రసాయనాలు ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయన్నారు. ప్రజల్లో ఈ-వ్యర్థాలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, తద్వారా ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నెలా ఒక స్లోగన్ తో ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడం ద్వారా లేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వాయుకాలుష్యం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత సమస్యను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. కనుక ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించే ప్రతిఒక్కరూ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు విషయాలను గుర్తుంచుకోవాలని కోరారు.



ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతీ పౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామమూర్తి, నగర అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ (ఇంజనీరింగ్) ఎం.సీహెచ్ కోటేశ్వరరావు, సీఎంఎం రామలక్ష్మి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవ సెలబ్రేషన్స్

ప్రజాభూమి, కామవరపుకోట



యోగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిర్వహింప చేసుకోవాలని కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవరరాజు అన్నారు. కామవరపుకోట లో ఉన్నటువంటి జిల్లా ప్రజా పరిషత్ ప్లస్ హై స్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, యోగ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ యోగా దినోత్సవం గౌరవ కామవరపుకోట తహసిల్దార్ ఆధ్వర్యంలో, జిల్లా ప్రజా పరిషత్ ప్లస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గవర్రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కామవరపుకోట సర్పంచ్ గౌరవనీయులు అనూష భాగ్యరాజు, తాహసిల్దార్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం అభివృద్ధి చెందుతాయి అని అన్నారు. సర్పంచ్ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగా అనేది మనిషి మానసిక శరీరాన్ని బట్టి క్రమశిక్షణతో కూడుకున్నది ఇది ఎన్నో మానసిక ఒత్తిడిలు మరియు అనారోగ్యం రుగ్మతల నుండి మనం ఉత్సాహంగా ఉల్లాసంగా జీవన ప్రయాణం చేయవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి జడ్పీ హై స్కూల్‌లో యోగా అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ప్రతి ఒక్కరూ యోగ పైన అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిఖిల్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో యోగపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యాన్ని కలిగించే యోగా ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. కామన్ యోగా ప్రోటోకాల్ మేరకు విద్యార్థులకు యోగా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయికార్యక్రమంలో ముఖ్యంగా తహసిల్దార్, విద్యాశాఖ అధికారి, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్, హౌసింగ్, ఐసిడిఎస్ సూపర్వైజర్, నరేగా ఏపీవో , వెలుగు ఏపిఎం శాఖల అధికారులు పాల్గొని ప్రజల్లో యోగా ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు, పెద్దలు మరియు యువత ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకంగా నిలుస్తుందని అందరూ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఆరోగ్యపరమైన చర్యలు, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగ నాడీ వ్యవస్థ పైన పనిచేస్తుంది

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి- సుబ్బారెడ్డి




ప్రజా భూమి, జీలుగుమిల్లి

యోగ నాడీ వ్యవస్థ పై పని చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ యోగ పై అవగాహన కలిగి ఉండాలని సుబ్బారెడ్డి అన్నారు. 11వ యోగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. దర్భ గూడెం లక్ష్మీపురం, పంచాయతీ ఆఫీసు వివిధ కార్యాలయాల వద్ద శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోఅనేక సంక్షేమాలు ప్రవేశపెట్టారని వాటినన్నిటినీ గ్రామస్థాయికి చేర్చే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడానికి ఎల్లవేళల కృషి చేస్తామని చెప్పారు. మోడీ 11 ఏళ్ల పరిపాలనలో అనేక మైళ్ళు రాళ్లను అధిగమించమని, వాటిలోనిది యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా, “ “యోగా “ఆకృతితో శుభాకాంక్షలతో.. వేదుల జనార్దన రావు.. వాల్మీకి విజ్ఞాన కేంద్రం, వంకా వారిగూడెంలో వేదుల జనార్ధన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహింప చేశారు. విద్యార్థిని విద్యార్థుల చేత యోగ ఆకృతి నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాముల వారి గూడెం లో ఎన్ ఆర్ జి సి కార్మికులతో యోగా కార్యక్రమం.

ప్రజా భూమి, జీలుగుమిల్లి




యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు దేహదారుఢ్యాని పరిరక్షించుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాముల వారి గూడెంలో ఎన్.ఆర్.జి.సి కార్యక్రమంలో పాల్గొని యోగ విశిష్టతను ఆయన తెలియజేశారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఎన్.ఆర్.జి.సి పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అజమానిషీతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన కార్యక్రమాలను వివరింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీసీ ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్, స్వర్ణ వారి గూడెం పంచాయతీ ప్రెసిడెంట్ నూప వెంకటేశ్వరరావు, ఎన్ ఆర్ జి సి కార్మికులు పాల్గొన్నారు. అనంతరం యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు.

## పెదపాడు గ్రంథాలయం ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

పెదపాడు శాఖా గ్రంథాలయం ఆవరణములో జూన్ 21 శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా “యోగా%శీ%ధ్రా కార్యక్రమం “జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు ఆదేశానుసారం ఘనంగా నిర్వహించడం జరిగి0ది. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ డి.రేణుక ఎల్లమ్మ పాల్గొని విద్యార్థిని విద్యార్థుల కు యోగా వలన కలిగే బహుళ ప్రయోజనాలు వివరించారు, యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మన జీవన విధానంలో యోగా ఓ భాగం కావాలని సూచించారు, ప్రతిరోజు 30 నిమిషాల పాటు యోగాసనాలు చేయటం వలన జ్ఞాపకశక్తి ,ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా రుగ్మతలు తొలగిపోతాయి అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు పలు యోగాసనాలు నేర్పించి, వేయించినారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించి, పాల్గొనిన విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం జరిగింది.



# ఏలూరు జిల్లాలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

**జిల్లావ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహణ**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మాసోత్స వాలను పురస్కరించుకొని శనివారం ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రధాన వేదిక గా నిర్వహిస్తున్న యోగా కార్య క్రమంనకు ముఖ్య అతిథులు గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు విచ్చేయగా..వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డి ఆర్ ఓ వి.విశ్వేశ్వర రావు, ఇడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో జరుగు తున్న యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగా విశిష్టత, దైనందిక జీవితం లో యోగా ప్రాముఖ్యత సంబంధిత అంశాలపై చేసిన ప్రసంగా లను వర్చువల్ విధానం లో జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ ,ఏలూరు శాసన సభ్యులు, దెందులూరు ఎమ్మెల్యే, మేయర్, జెసి తదితరులు తిలకించారు. అనంతరం యోగా గురువులు యోగా విశిష్టతను వివరిస్తూ.. యోగాసనాల ప్రాముఖ్యత ను వివరిస్తూ యోగాను నేర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మే, 21వ తేదీ నుండి జూన్, 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు విజవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ కలెక్టర్ అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో యోగా అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా లో ప్రధాన వేదికగా ఏలూరు సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణం లపెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించుకున్నామన్నారు. దీంతోపాటు ఏలూరు నగరంలోని ఇండోర్ స్టేడియం ,అల్లూరి సీతారామరాజు స్టేడియం లల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 9 లక్షల 59 వేల 635 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వారందరినీ ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అందరి జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలన్నారు. నేడు ప్రపంచానికి యోగా ఒక మార్గదర్శక శక్తిగా మారిందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లో నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం గా జరిగిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములైన ఏలూరు ప్రజలకు జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే చంటి అభినందనలు తెలుపుతూ ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేసారని అభినందించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి నెలరోజులపాటు రాష్ట్ర, జిల్లా వ్యాప్గంగా ఒక ఉద్యమంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. యోగా ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా.ప్రసాదరావు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్, డీఈ ఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏ పి సి పంకజ్ కుమార్, ఆర్. ఎం.ఆర్., మేతర అజయ్, ఆయుష్ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి శారద, పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ నాడీ వ్యవస్థ పైన పనిచేస్తుంది

### ఎంపీడీవో సరళ కుమారి

ప్రజా భూమి, కామవరపుకోట



యోగ నాడీ వ్యవస్థ పైన పనిచేస్తుందని, అందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సరళ కుమారి అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఈరోజు శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి స్కూళ్లలో కాలేజీల్లో పురపాలక నగర కార్యాలయంలో ప్రతి చోట కూడా ఈరోజు కార్యక్రమం నిర్వహిస్తున్నారు . అందులో భాగంగా తడికలపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హైస్కూల్ ఆవరణలో యోగేంద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యోగా చేయటం వల్ల మన శరీరంలోని నాడీ వ్యవస్థ బాగా పనిచేస్తుందని మానసికంగా శారీరకంగా ఎంతో ఆహ్లాదంగా ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు కొద్ది సమయం కేటాయించి యోగా చేయడం ప్రతి మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడుతుంది ఈ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తడికలపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్తులు పురుషులు స్త్రీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బొప్పన అంజయ్య,బొంతు వెంకటేశ్వరరావు,తూత బాలాజీ, బాలు,వంగపండు శ్రీనివాసరావు హెూమియోపతి, మెరుగు సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




కోట రామచంద్రపురం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రాజెక్ట్ అధికారి దృష్టికి గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలను తీసుకువెళ్లినట్లు ఆదివాసి గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం ముఖ్య నాయకుడు తెల్లం సూరిబాబు చెప్పారు. ఆదివాసి గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం సభ్యులు శనివారం, కోట రామచంద్రపురం, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కె. రాములు నాయక్ ను కలిసి వారి సమస్యలను వివరించినట్లు చెప్పారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి సాధారణ బదిలీల విషయంలో గిరిజన గ్రామ సచివాలయ ఉద్యోగులకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సాధారణ బదిలీల విషయంలో స్థానికంగా పనిచేస్తున్నటువంటి గిరిజన గ్రామ సచివాలయ ఉద్యోగులు స్థానిక మండలాల్లోనే అనగా గిరిజన మండలాల్లోని పనిచేసే విధంగా తగు చర్యల తీసుకోవాల్సిందిగా కోరినట్లు చెప్పారు. అదేవిధంగా మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతంలోకి బదిలీల పేరుతో షెడ్యూల్డ్ ప్రాంతాల లోనికి రావడాన్ని నిరోధించ మని కూడా కోరినట్లు చెప్పారు. ప్రమోషన్ల విషయంలో కూడా ఆదివాసి గిరిజన గ్రామ సచివాలయ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించినట్లు చెప్పారు. సమస్యలపై పిఓ రాములు నాయక్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వానికి నివేదిక పంపించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రాజెక్టు అధికారిని కలిసిన వారిలో కుంజ రవీంద్ర,గుండి ముత్యాలరావు,తెల్లం మోహన్,కురం సూర్యచంద్రం, కురం శ్రీదేవి, కొవ్వాసు సుధ,వగ్గేల మౌనిక తదితరులు ఉన్నారు.

## యోగాతో శారీరక సామర్థ్యం, మానసిక ప్రశాంతత

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కె.రాములు నాయక్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



యోగాతో శారీరక సామర్థ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ,ప్రాజెక్టు అధికారి కె రాములు నాయక్ అన్నారు. 11వ ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కోట రామచంద్రపురం ఐటిడిఏ వద్ద ఉదయం 6:30 నుండి 8:30 వరకు ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటిడిఏ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ యోగ అతి ప్రాచీనమైనదైనప్పటికి నిత్య నూతనమైనది, అమూల్యమైనది అన్నారు. మనదేశంలో పుట్టిన ప్రాచీన విజ్ఞాన శాస్త్రాలలో యోగ అతి ముఖ్యమైనదిగా అభివర్ణించారు. యోగాతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత తప్పక లభిస్తాయి అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం యోగాభ్యాసంతో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని సూచించారు. భారతీయ యోగ శాస్త్రం నేర్చుకోవడానికి ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయని అన్నారు. ఐదు వేల సంవత్సరాలుగా భారతీయ జీవన విధానంలో యోగా విద్య అంతర్భాగం అయ్యిందన్నారు. భావితరాల ఆరోగ్యం, అభివృద్ధి కోసం తపించిన మహర్షులు అందించిన గొప్ప శాస్త్రం యోగ శాస్త్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. శ్రీవిద్య, డివైఈవో, డి ఈ శ్రీనివాసరావు, సిబ్బంది సర్పంచ్ కె. బొజ్జియ్య, కార్యాలయం అధికారులు, సిబ్బంది, ఉపాధ్యయులు , విద్యార్థులు, పాల్గొన్నారు

## విఆర్ పురం మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రాజూపేట కాలని పంచాయతీ కార్యాలయం వద్ద, అబ్దుల్ కలాం స్కూల్ వద్ద, తదితర చోట్ల ప్రపంచ యోగ దినోత్సవంనీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సాయి రమణ మాట్లాడుతూ రోజూ యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని త ్ క ్ ్ ణ వ ే ం మెరుగుపరుస్తుంది, ఇది మీ శరీరానికి రిఫ్రెష్ శక్తిని ఇస్తుంది, రోజూ యోగా చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది శరీరంలో ఆక్సిజనేషన్‌ను ఎనేబుల్ చేస్తుంది, దీని కారణంగా శరీరం శాంతించడంతో రక్తపోటులో గణనీయమైన తగ్గింపు ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చినబాబు, అతిథి అధ్యాపకులు మురళి దొర, నాగ సాంబశివరాజు సత్యనారాయణ, నరసింహారావు, ఎలిసా, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, బాలు, దేవి పాల్గొన్నారు.

## గురుకులాలలో స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులు స్వీకరణ పరీక్ష తేదీలు వెల్లడి

### ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల ఏలేశ్వరం ప్రిన్సిపాల్ కుడిపూడి చంద్ర శారదా దేవి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో విద్యార్థుల ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని,( ఏపీఎస్డబ్ల్యూఆర్ఈ ఐఎస్ ) ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ప్రకటనలో తెలిపినట్లు ఏలేశ్వరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కుడిపూడి చంద్ర శారదా దేవి శనివారం తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు ద్వారా ఎంపిక చేపట్టడం జరుగుతుందని ఇప్పటికే తెలుపుగా తేదీలను ప్రకటించిందన్నారు. 5 వ తరగతి బాలికల ప్రవేశానికి ఈనెల 22వ తేదీన,కాకినాడలోనిసాంబమూర్తి నగర్ లో తక్షణ ప్రవేశాలు కల్పిస్తారని. బాలురకు ఈ నెల 23 వ తేదీన ద్రాక్షారామం యందు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ చేపడతారని తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బాలికలకు ఈనెల 25 వ తారీఖున కాకినాడ ఎస్ఎం నగర్ లో స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నారని, 6వ తరగతి నుండి 9వ తరగతి బాలురకు ఎల్ ఎన్ పురం లో స్పోట్ అడ్మిషన్ చేపడతారని తెలిపారు. జూనియర్ ఇంటర్ అమ్మాయిల స్పాట్ అడ్మిషన్ ఈనెల 26వ తేదీ పండూరు వెంకటాపురం లో జరగనుందని, జూనియర్ ఇంటర్ అబ్బాయిలు స్పాట్ అడ్మిషన్ ఈనెల 27వ తేదీ ద్రాక్షారామంలో నిర్వహిస్తారని ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ ప్రకటించిందన్నారు కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశాల కొరకు దరఖాస్తులు ముద్దుగా ఆయా గురుకుల పాఠశాలల్లో అందించాలని. ఏలేశ్వరం బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కుడిపూడి చంద్ర శారదాదేవి తెలిపారు.

## వీరవరంలో యోగాంధ్ర కార్యక్రమం

### పాల్గొన్న ఎంపీపీ తోట రవి,జడ్పిటిసి తోట గాంధీ

ప్రజా భూమి కిర్లంపూడి



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కిర్లంపూడి మండలం వీరవరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,జడ్పిటిసి తోట గాంధీ,ఎంపీడివో బి. హరికృష్ణ పాల్గొని విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞాపకశక్తికి, శరీర దృఢత్వానికి యోగా మంచి సాధనం అని,అందరూ ప్రతిరోజు యోగా చేసి మీ ఆయుస్సుని పెంచు కోవాలని,అనారోగ్య రుగ్మతల నుండి కాపాడే గొప్ప సాధనం యోగా అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అవ్వడం శుభ సూచికమన్నారు.విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డు నెలకొల్పిన సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి మరియు ఇతర పెద్దలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరవరం టిడిపి నాయకులు గొల్లపల్లి సూరిబాబు,వీరవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తూర్పు లక్ష్మీపురంలో యోగా దినోత్సవం

### పాల్గొన్నఎంపీడివో సూర్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ హాజరయ్యారు.యోగా ఆసనాలను వేస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో యోగాను తప్పనిసరి చేసుకోవాలని సూచించారు. రోజులో ఒక గంట పాటు యోగా ఆసనాలు ద్వారా మానసిక ఉల్లాసం,మంచి ఆరోగ్యం,మన శరీరంపై మనకు పట్టు లభిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుండి యోగాసనాలు వేయడం ద్వారా ఏకాగ్రతతో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని ఈ సందర్భంగా ఎండిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కూటమి నాయకులు,గ్రామ వివిధ శాఖల అధికారులు, పాఠశాల అధ్యాపకులు, అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్స్,వెలుగు సిబ్బంది,ఎస్ హెచ్ జి సభ్యులు,విద్యార్థులు, యువత,ఉపాధి శ్రామికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ కుడిపూడి చంద్ర శారదా దేవి ఆధ్వర్యంలో

## ఏలేశ్వరం బాలయోగి గురుకులంలో ఘనంగా యోగా దినోత్సవం





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఏలేశ్వరం బాలయోగి గురుకుల పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం ప్రిన్సిపల్ కుడిపూడి చంద్ర శారదా దేవి ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్యేక యోగాసన కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. విద్యార్థినులచే పలు రకాల యోగాసనాలు వేయిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. మానవ జీవితంలో ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ యోగాను తమ తమ జీవితాలలో భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఆరోగ్య స్ఫూర్తిని నింపిందని బాలయోగి గురుకులం ప్రిన్సిపాల్ శారద తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వన్ ఎర్త్ వన్ హెల్త్ కాన్సెప్ట్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "వన్ ఎర్త్ వన్ హెల్త్ కాన్సెప్ట్ పై స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ఆవరణలో శుక్రవారం రంగోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమం లో ముఖ్య అతిథులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా.జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి లు హాజరై ముగ్గులను తిలకించి, మహిళలను అభినందించడం జరిగింది. ఈ పోటీలలో పలువురు అధికార, అనధికార, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. వీరిలో తొలి విజేతగా ఆర్.సంధ్యా రాణి, ప్రభుత్వ బీసీ కళాశాల బాలికలు, రాజమండ్రి (పట్టణ), రెండవ బహుమతి నిర్మల, అంగన్వాడి వర్కర్ రాజానగరం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ , మూడోవ బహుమతి భీమా బాయి, ప్రభుత్వ కళాశాల బాలికలు, రాజమండ్రి (గ్రామీణ) లు గెలుపొందడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ ఐ సి డి ఎస్ పిడి బి శశాంక తెలియ చేశారు.

## రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే ఉపేక్షించం...! జగన్ అండ్ టీంకు యోగ అత్యవసరం

**అసాంఘిక శక్తులకు ఓదార్పు యాత్రలా.**

**యోగాంధ్రతో ప్రపంచం ఆంధ్ర వైపు చూస్తుంది.**

**రాష్ట్రంలో జగన్ సినిమా ముగిసింది శుభం కార్డు పడింది.**

**మీడియాతో మంత్రి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు.**

ప్రజాభూమి,రామచంద్రపురం .



రాజకీయం మూసుకులో రౌడీయిజం చేస్తే సహించేది లేదని, జగన్ లండన్ మందులు వికటించిన నేపథ్యంలో జగన్ అండ్ టీంకు యోగా అవసరమని, యోగాతో కచ్చితంగా మానసిక స్థితి కుదుటపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం సాయంత్రం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జగన్ రప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా పరామర్శ యాత్రలు చేపట్టి కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాల్ని ఇస్తున్నారని దీన్ని సమాజం క్షమించదన్నారు. సినిమాల్లో మనుషుల్ని చంపే డైలాగులు సమర్థిస్తూ తన వ్యాఖ్యల్లో తప్పేముందని సమర్థించుకోవడం హాస్యాస్పదమన్నారు. జగన్ కు ఇదేం మానసికస్థితి, ఇదేం రోగమంటూ ఎద్దేవా చేశారు. జగన్ కు లండన్ మందులు పనిచేయలేదు.. కనీసం యోగాతోనైనా ఆరోగ్యం సక్కబడుతుంది.. యోగా ప్రాక్టీస్ చేయండని సూచించారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మంది యోగా పట్ల అవగాహన పెంపొందించుకున్నారని, జగన్ అండ్ టీం కూడా యోగ చేస్తే మానసిక స్థితి కుదుటపడుతుందిని చలోక్తులు విసిరారు. 3 లక్షల మందికి చేసిన పైగా యోగాంధ్ర నిర్వహణపై ప్రపంచమంతా ఆంధ్ర వైపు చూస్తోందని, పీఎం మోడీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో యోగాంధ్ర ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కిందన్నారు. జగన్ హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతూ కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవని ఆశ్చర్య వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని, గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతూ సమాజానికి ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.ప్రజలు భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలని, తాను ఇంకా సీఎం అనే భ్రమలోనే జగన్ ఉన్నారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి హింసా రాజకీయాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. వైసీపీకు ప్రజలు ఎప్పుడో సినిమా చూపించి, శుభం కార్డు వేశారని అన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండలంలో పలు పాఠశాలల్లోని రాజకీయ నాయకుల్లో ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని పెద్దనాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఒత్తిడికి గురి అవుతున్న మానవ జీవితంలో మంచి ఆరోగ్యంతో ఉండాలంటే యోగా ఎంతో ప్రయోజనం చేగుతుందని వ్యాఖ్యానించారు. అలాగే వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావుల ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం లింగంపర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెంటకోట మోహన్ టిడిపి నాయకుడు సుబ్బరాజు( బ్యాంకురాజు) తదితర నాయకులతోపాటు కూటమి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో కూడా యోగాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. అలాగే ఆప్కో ప్రసాద్ యోగా గురువు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో వాగు గున్న బాబు, బ్యాంకు నాగేశ్వరరావు ఊర గంగా ఊర నాగబాబు మెకానిక్ శ్రీను టైలర్ నాగేశ్వరరావు వాగు బుల్లయ్య పట్నాయక్ తదితరులు పాల్గొని యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## స్థానిక కోనేటి బడి ఆవరణలో నగర పంచాయతీ చైర్పర్సన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

యోగ వల్ల శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తుందని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. శనివారం స్థానిక కోనేటి బడి ఆవరణలో విద్యార్థులతో పాటు నగర పంచాయతీ సిబ్బంది డ్వాక్రా మహిళలతో అంత ర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ తో పాటు నగర పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ ఎస్ జి డ్వాక్రా మహిళలు య ా ని వ ే ు ట ర ్ ల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని యోగాబ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు విద్యార్థులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## భాష్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూల్లో ప్రైవేట్ కాలేజీలో ప్రభుత్వ కార్యాలయాల్లో సచివాలయ వార్డుల్లో యోగా కార్యక్రమంలో చిన్న పెద్ద అనే లేకుండా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు భాష్యం.పాఠశాల ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపల్ వేణు మాట్లాడుతూ భారతీయ దైనందిన జీవితంలో యోగ ఒక భాగమని యోగా చేయడం ద్వారా అనేక రుగ్మతలను శారీరక మరియు మానసిక రుగ్మతల నుండి విముక్తి కలుగుతుందని మరియు శారీరక మానసిక న ా ై ఎ ా ౕ ణ య ం పెంపొందుతుందని పేర్కొన్నారు. పిఠాపురం భాష్యం పాఠశాల యోగ టీచర్ అంజలి ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో వేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సుమారుగా 400 మంది తల్లిదండ్రులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు పాఠశాల ప్రైమరీ హెచ్ఎం అరుణ మాట్లాడుతూ యోగాన్ని కరికలంలో ఒక భాగంగా చేయడం జరిగిందని విద్యార్థులు మానసికంగా దృఢత్వం సాధించడానికి యోగాన్ని అమలుపరుస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోల్నర్తి వేణు ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మరియు పిఈటి లు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అల్పాహారంలో బాగోలేదని స్టూడెంట్స్ అసంతృప్తి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ పేరెంట్స్ కమిటీ పి లక్ష్మణరావు మరియు కమిటీ సభ్యులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం టిఫిన్ ఏర్పాటు చేశారు ఈ టిఫిను మిడ్ డే మీల్స్ లో భాగంగా ఏ ఎస్ ఆర్ మిడ్ డే మీల్స్ ఏజెన్సీ బెండపూడి వారి ఆధ్వర్యంలో టిఫిన్ పంపించారు ఆ టిఫిన్ ఉప్మాలో నీళ్లు మధ్య మధ్యలో గడ్డల కింద కడేసి ఉంది ఈ టిఫిన్ చూసిన వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి లక్ష్మణరావు వైస్ చైర్మన్ భవాని కౌన్సిలర్లు రాయుడు శ్రీనివాసరావు అల్లవరపు నగేష్ కలిసి ఉదయం జిల్లా మిడ్ డే మీల్స్ అధికారికి టిఫిన్ బాగోలేదు అనే విషయాన్ని తెలియపరచడం జరిగింది స్కూల్ స్టాఫ్ పేరెంట్స్ కమిటీ కలిపి ఏ ఎస్ ఆర్ మిడ్ డే మీల్స్ వారికి ఫోన్ చేసి టిఫిన్ బాగోలేదని చెప్పడం జరిగింది అలాగే ఈరోజు వచ్చిన మధ్యాహ్నం భోజనం కూడా బాగోలేదు అని తెలియపరచడం జరిగింది





## జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి అమలాపురం

ఇంటర్నేషనల్ యోగాదినోత్సవం సందర్భంగా శనివారం గొల్లవిల్లి జిల్లా పరిషత్ పాటశాల లో యోగాసనాలు అత్యంత వైభవంగా నిర్వ హించారు . ఈకార్యక్రమంలో డ్వామా పిడి మరియు స్పెషల్ ఆఫీసర్ రాంబాబు జడ్ పి టిసి గెద్దం సంపదరావు హేమా నంద్ సర్పంచ్ జొన్నాడ దుర్గ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## యోగాంధ్ర ఆరోగ్య ఆంధ్రా మనందరి బాధ్యత: చేయూత రవి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ పిఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ డి ఐ కెవివి సత్యనారాయణ పాల్గొనగా ఇతర పాఠశాలల నుండి 200 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.పీడీలు పట్టాభి, బేగంల ఆధ్వర్యంలో ఆసనాలు వేశారు.వక్తలు ప్రధానోపాధ్యాయులు ప్రేమ జ్యోతి,చేయూత రవిలు మాట్లాడగా ఆసనాలు వేసిన విద్యార్థులను సన్మానించారు. ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## ఎమ్మార్వో కార్యాలయంలో వీఆర్వో లకు ఉత్తమ అవార్డులు ప్రదానం

ప్రజాభూమి,రామచంద్రపుం



రెవిన్యూ డే సందర్భంగా రామచంద్రపురం మండల రెవిన్యూ కార్యక్రమంలో రామచంద్రపురం ఎం ఆర్ ఓ బండి మృత్యుంజయరావు ఆద్వర్యంలో, ప్రజాసేవలో–దశాబ్దాల రెవిన్యూ వ్యవస్థ, “రెవిన్యూ డే 2025” కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలురువురు వి ఆర్ ఓ లకు బెస్ట్ పెర్ఫార్మ్ అవార్డ్ బహుకరించారు. అందులో భాగంగా హసన్ బాద గ్రామ వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు కి ఈ అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.

## ముత్యాలమ్మ జాతర తీర్థం మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

### ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి.

ప్రజాభూమి,రామచంద్రపురం.





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్ధ మహోత్సవాలను మంగళవారం బుధవారం రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరుమూర్తి తెలిపారు. ఈమేరకు శనివారం శ్రీ వారి ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో మూర్తి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరుగాంచిన శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్థం ఘనంగానిర్వహించాలని తీర్మానించామన్నారు. రామచంద్రపురం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ శ్రీ ముత్యాలమ్మవారిని దర్శించి తల్లి అనుగ్రహం పొందవలసిందిగా ఈసంధర్బంగా ఆయన కోరారు. అమ్మవారి తీర్థం సందర్భంగా పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ సరస్వతి దేవి పూజలు నిర్వహించి ఉచితంగా పుస్తకములు పెన్నులు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశం ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాల్సిందిగా మూర్తి విజ్ఞప్తి చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మర్రి గణపతి కార్యదర్శి రెడ్డి కృష్ణ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయం వద్ద తొగరు మూర్తిఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ సమావేశంలో మద్దెల అశోక్,కొమరిగిరి వెంకట రమణ,గొర్రెల నరసింహా,మర్రి నరసింహా విజయ్, ఉజురు చినబాబు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారులపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

ప్రజాభూమి అమలాపురం



మోడల్ స్కూల్ పేరుతో చిన్న పిల్లల్ని కిలోమీటర్ల దూరం నడిపించడాన్ని వ్యతిరేకిస్తు యస్ యానంలో పెదపేట పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేసారు. ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం పెద పేట (అంబేద్కర్ నగర్) లో ఉన్న ప్రాథమిక పాఠశాల లో 20 మంది విద్యార్థులు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్నారు ఇందులో మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను మోడల్ స్కూల్ పేరుతో ఇక్కడికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న శ్రీరామ నగర్ స్కూల్ మోడల్ స్కూల్ చేసామని చెప్పి దాదాపు పది మంది విద్యార్థులను మోడల్ స్కూల్ కి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులందరూ మోడల్ స్కూల్ కి నడిచి వెళ్ళాలంటే చాల ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందన్నారు. వెళ్లే దారిలో గ్రామీణ ప్రాంతం కావడంతో నిరంతరం రోడ్లమీద పశువులు వీధి కుక్కలు తిష్ట వేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. చిన్నపిల్లలు రెండు కిలోమీటర్ల మేర ఎలా నడిచి వెళ్తారని తల్లిదండ్రులు ఆగ్రహించి శనివారం పెద్దపేట పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు విద్యాశాఖ అధికారులకు మొరపెట్టుకున్న నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న తమ పిల్లలకు భద్రత కావాలని తల్లిదండ్రులతో కనీసం చర్చించకుండా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్కూలుకు విద్యార్థులను ఎలా మారుస్తారని ప్రశ్నించారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మూడు నాలుగు ఐదు తరగతులను పెదపేట పాఠశాలలోనే కొనసాగించి తమ పిల్లల విద్యాభివృద్ధికి సహకరించి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## హసన్ బాద్ సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం

**ఆరు కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమం.చూపరులను ఆకట్టుకున్న యోగ ఆకృతి.**

**స్వచ్ఛ ఆంధ్ర కారుకునుల భాగంగా ర్యాలీ. వికసిత్ భారత 2047 ప్రతిజ్ఞ.**





ప్రజాభూమి,రామచంద్రపురం.

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు వాళ్ళు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలకు దగ్గరగా ఆయా ప్రాంతాలలో ఆరు కేంద్రాల వద్ద సచివాలయ సిబ్బంది నిర్వహణలో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జెడ్పీపిఎచ్ స్కూల్ విద్యార్థులు యోగ ఆకృతిలో నిలబడి యోగా చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీగా తిరిగి పరిశుభ్రత,నీటి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సర్పంచ్ ఆధ్యర్యంలో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం సంకల్పముతో సాకారం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులచే వికసిత భారత్ సంకల్ప వీధి సమావేశం నిర్వహించి “వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ”చేయించారు. 11 ఏళ్ల మోడీ సుపరిపాలనలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూడుకున్న కరపత్రాలను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు గ్రామస్థులకు అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా సర్పంచ్ గ్రామ మహిళచే మొక్కలను నాటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్,వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం,పంచాయతీ, రెవిన్యూ,ఆరోగ్య,డోక్రా, అంగన్వాడి సిబ్బంది,ఉపాధి హామీ వేతనదారులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా జీవనశైలిలో మార్పు...!

**బందరపూడి సర్పంచ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం.**

**సహకరించిన పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ తిరుమలగిరి కృతజ్ఞతలు.**

ప్రజాభూమి,కాజులూరు.



ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా మన జీవనశైలిలో మార్పులు వచ్చి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలమని బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యన్నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని బందనపూడి గ్రామ సర్పంచ్ తిరుమలవేణి సత్యనారాయణ,గ్రామ ప్రజలతో పాటు రైతులతో కలిసి యోగాలో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో, యోగా యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించి, ప్రజల్లో ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన పంచాయతీ సిబ్బందికి మరియు కార్యదర్శి కి ఈసంధర్బంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచానికే యోగా నేర్పిన విశ్వ గురువు భారతదేశం: ఎంపి గంటి హరీష్ మాధుర్

ప్రజాభూమి అమలాపురం





ప్రపంచానికే యోగానేర్పిన విశ్వ గురువు భారత దేశం అని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్ అన్నారు. పదకొండవ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకల లో భాగంగా అమలాపురం లోని కిమ్స్ కళాశాలనందు అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన కామన్ ప్రొటోకాల్ యోగాసనాల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హరీష్ మాధుర్ పాల్గొన్నారు. ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశం తో గౌరవ ముఖ్య మంత్రి మార్గనిర్దేశం తో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహించారన్నారు. వర్షం పడి ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ అధికారులు ప్రజలు 5వేల మంది పాల్గొని నిలబడి యోగాసనాలు వేస్తూ ప్రక్రియను విజ యవంతం చేయడం ఎంతో గర్వకారణమన్నారు. రోజువారీగా ఒక్కొక్క ఇతివృత్తం తో యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజ యంగా నిర్వహించార న్నారు. మానవాళికి మానసిక శారీరక సౌభా గ్యాన్ని ప్రసాదించే శక్తివం తమైన దివ్య ఔషధం యోగా అన్నారు. రోజు వారి ఇతివృత్తాలతో రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను ఈ థీమ్ యోగాను నిర్వహిం చినట్లు తెలిపారు వాడపల్లి, దాక్షారామం, అంతర్వేది దేవాలయాలలోని అంతర్వేది బీచ్ ప్రాం తాల్లోనూ యోగా విశిష్టతను వివరించి యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ద్వారా నెలరోజులపాటు చైతన్య కార్యక్రమాలు ప్రజలు ఆచరించేలా వివిధ రకాలుగా నిర్వహించిందన్నారు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగా హన కల్పించడం తో పాటు అభ్యసన వేయించడం జరిగిం దన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి ప్రసంగిస్తూ యోగా దేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యో గా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి అన్ని వర్గాల ప్రజలు జీవితంలో యోగా అంతర్భా గం చేసుకోవాలన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించే దిశగా ఈ ఏడాది ఏపీలో యోగా డే ను నిర్వహించాలన్న ప్రధాని ఆకాంక్షల మేరకు విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఐదు లక్షల మందితో కార్యక్ర మాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. యోగా ను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరో గ్యాన్ని మెరుగుపరుచుకునేలా జూన్ 21 తర్వాత 9వ తరగతి చదువుతున్న పిల్లలకి పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంద న్నారు. తొలుత యోగాసనాలు వేయించి యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయిం చారు. యోగా మాస ఉత్స వాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో చైతన్య వైద్య కళాశాల ఫౌండర్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు ద్వారా డీఈవో సలీం భాష, డ్వామా పిడి మధుసూదన్, యోగ మాస్టర్ వెంకటేశ్వరరావు ఆయుష్ వైద్య అధికారిని డాక్టర్ విజయ్ కుమారి జిల్లాస్థాయి అధికారులు మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## 24 గంటలు స్తంభించిన బిఎస్ఎన్ఎల్ సేవలు

**మూగబోయిన గొల్లపాలెం,కాజులూరు ,జగన్నాథగిరి ఎక్సేంజ్ లు.**

**బ్యాంకులు, పోస్టాఫీసు, వాణిజ్య వినియోగదారులు ఇక్కట్లు.**

**కేబుల్ నెట్వర్కింగ్ సేవలు బంద్.**

**గొర్రిపూడి-పాతర్లగడ్డ రహదారిలో కేబుల్ కట్.**







ప్రజాభూమి,కాజులూరు.

ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ సేవలు 24 గంటల పాటు స్తంభించడంతో కాజులూరు, గొల్లపాలెం ,జగన్నాథగిరి, ఎక్స్చేంజ్లు మూగబోయి వినియోగ దారులు ఇక్కట్లు గురయ్యారు. దీంతో శనివారం గొల్లపాలెం కాజులూరు గ్రామాల్లో బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల్లో బిఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోవడంతో వేలాదిమంది వినియోగదారులకు ఇక్కట్లు వర్ణనాతీతం. అలాగే కేబుల్ నెట్వర్క్ సేవలు సైతం పూర్తిగా స్తంభించాయి. కాకినాడ – కోటిపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని గొర్రిపూడి–పాతర్లడ్డ గ్రామాల మార్గం మధ్యలో భూమికి ఆరు అడుగుల లోతులో ఉన్న కేబుల్ కట్ అయిన కారణంగా సేవలు 24 గంటల పాటు స్తంభించాయి .వివరాల్లోకెళ్తే శుక్రవారం నాలుగు గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా బిఎస్ఎన్ఎల్ సేవలు స్తంభించాయి. అయితే బిఎస్ఎన్ఎల్ సేవలు తరచూ స్తంభించడం ఆగిపోవడం పరిపాటే కదా అని వినియోగదారులు గంట రెండు గంటల పాటు వేచి చూసినప్పటికీ ఎప్పటికీ రాకపోవడంతో వినియోగదారులు సహనం కోల్పోయారు. అయితే ప్రాబ్లం మాత్రం ఎవరికీ తెలియలేదు. శనివారం ఉదయం కూడా యధా ప్రకారం సేవలు స్తంభించుకోవడంతో వినియోగ దారులు మరింతగా ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఉదయం 10:00 కల్లా బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్ , ప్రభుత్వ రంగ కార్యాలయాలకు వచ్చిన ఉద్యోగుల సైతం కంప్యూటర్లు మొరాయించడంతో అయోమయానికి గురయ్యారు. ఇటీవల ప్రభుత్వం తల్లికి వందనం పేరిట సొమ్ములు బ్యాంకులో వేయడంతో విషయం తెలియని వినియోగదారులు భారీ స్థాయిలో బ్యాంకుల వద్దకు చేరుకుని క్యూ లైన్లో ఉంటూ విసుగు చెంది విషయం ఆనోట ఈనోటా తెలుసుకుని ఇప్పట్లో పని పూర్తి కాదని వెనుతిరిగి వెళ్లారు. ఇది ఇలా ఉండగా సెల్ఫోన్ వినియోగదారులైతే మరింతగా అసహనానికి గురయ్యారు. కేవలం బిఎస్ఎన్ఎల్ సేవల మీదే ఆధారపడిన వారైతే మరింత ఇక్కట్లుపాలై బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నట్లు ఫీలయ్యారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు ,పోస్ట్ ఆఫీసులు ,ప్రభుత్వ కార్యాలయాలు, పలువురు వాణిజ్య వ్యాపారస్తులు, కేబుల్ నెట్వర్క్ వినియోగదారులు ఈ సేవలపైనే ఆధారపడటంతో 24 గంటలపాటు అయోమయ పరిస్థితి ఏర్పడి ప్రత్యామ్నాయ మార్గం లేక దిక్కు తోచని స్థితిలో వేచి చూడాల్సి పరిస్థితి నెలకొంది. ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు స్తంభించిన బిఎస్ఎన్ సేవలు శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పునః ప్రారంభయ్యాయి. దీంతో మండల పరిధిలో గొల్లపాలెం, శెలపాక, ఆర్యవటం ,బంధనపూడి, టీ మామిడాడ ,తర్లంపూడి జగన్నాథగిరి, చేదువాడ ,శీల కాజులూరు, పెనుమళ్ళ, అంద్రంగి, తనుమళ్ళ, తిప్పరాజుపాలెం, తదితరు గ్రామాల ప్రజలకు సేవలు స్తంభించడంతో వినియోగదారులు ఇక్కట్లు వర్ణనాతీతం.

**కేబుల్ కటింగ్ కారణంగానే సేవలు బంద్: జె టి ఓ రాంబాబు.**

కాకినాడ– కోటిపల్లి ప్రధాన రహదారినిఆనుకొని గొర్రెపూడి పాతర్లగడ్డ గ్రామాల మార్గమధ్యంలో భూమి లోపల గల కేబుల్ కట్ అవ్వడం కారణంగానే సేవలు స్తంభించాయని జూనియర్ టెలికం ఆఫీసర్ బి .రాంబాబు స్పష్టం చేశారు. రహదారి వెంబడి కాలువ నుండి రైతులు రహదారి అటువైపుకు తూరలు వేసేందుకు ప్రొక్లైన్ తో తవ్వుతుండగా భూమికి ఆరడుగుల లోతులో గల కేబుల్ వైరుకు తగిలి కట్ అయినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా సేవలు స్తంభించడంతో విషయం తెలుసుకున్నామని అప్పటికే చీకటి పడిపోయిన కారణంగా శనివారం ఉదయం నుండి తమ సిబ్బందితో సంఘటన ప్రదేశానికి చేరుకునే సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల అసౌకర్యానికి చింతిస్తున్నామని ఈ సందర్భంగా జెటిఒ రాంబాబు పేర్కొన్నారు.

## ఒత్తిడిని జయించడానికి యోగ అత్యుత్తమ మార్గం:యోగ గురువు తొగరు మూర్తి

**అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు.**

ప్రజాభూమి రామచంద్రపురం.





ఈ ఆధునిక కాలంలో నిత్యం మానవులు గురవుతున్న ఒత్తిడిని జయించడానికి యోగ ఉత్తమమైన మార్గమని యోగా గురువు తొగర మూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఈ మేరకు శనివారంఅంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉద్యానవన పాలిటెక్నిక్ కళాశాల తోపాటు బుద్ధవరపు మహాదేవు కళా వేదిక యందు సూర్య నమస్కారములు, యోగ ఆసనాలు,ఓంకారం విశిష్టత గురించి యోగా గురువు తొగరు మూర్తితెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు సూర్య నమస్కరములు చేయుట వలన జ్ఞాపకశక్తి పెరిగి ఆలోచనలు స్పష్టత,భావ వ్యక్తీకరణలో ప్రజ్ఞ కలిగి ఉన్నత లక్ష్యాలకు చేరువ అవుతారని తెలిపారు. ప్రపంచంలోని అనేక యూనివర్సిటీలలో ఓంకారం మీద పరిశోధన చేయగా మృత్యుంజయ జపంగా తేలిందని తెలిపారు. ఓంకారం చేయటం వలన రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి కార్బన్డయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వల తగ్గుతాయని తద్వారా శరీరానికి మనసుకు అలసట ఉండదని పరిశోధనల ద్వారా తేలిందని తెలిపారు. రోజు 21సార్లు ఓంకారం చేయటం ద్వారా మీ రక్తపోటు తగ్గి, రక్త ప్రసరణ సక్రమంగా జరిగి మీ గుండె ఆరోగ్యం పది లంగా ఉంటుందని తెలిపారు. ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుందని, కిడ్నీ వ్యవస్థ క్రమబద్ధంగా పని చేస్తూ థైరాయిడ్ పనితీరును క్రమబద్ధం చేస్తుందని తొగరు మూర్తి తెలిపారు. ఓంకారం వలన ఇంకా అనేక ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు సాధన చేసి ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ చిన్నబ్బాయి, డాక్టర్ నిస్సి ఫ్లోరా,మహేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. బుద్ధవరపు మహాదేవ్ కళావేదిక యందు పట్టణ ప్రముఖులు ప్రజాప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారని తెలిపారు.పొద్దున్నే చేసిన యోగా..దేవుడికి చేసిన పూజ..పెద్దలకు చేసిన సేవ.. ఇతరులకు చేసిన సహాయం... ఎప్పటికీ వృధాగా పోవని ఈ సందర్భంగా మూర్తి పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా ప్రతిజ్ఞా చేయించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



శనివారం జాతీయ రహదారి పై యోగాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా, 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి.ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గం శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ , దేశ ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించే యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా యోగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం వేదికగా మూడు లక్షల మంది తో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. . స్వచ్ఛందంగా యోగా సాధన కార్యక్రమం లో భాగస్వామ్యం అయిన వారికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా ధ్రువపత్రాలను అందచేసారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జీ ఎంపిడివో ఆర్మ్స్ట్రాంగ్. రూరల్ మండలం ప్రత్యేక అధికారి కే ఎన్.జ్యోతి , ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదరించండి-దానధర్మాలు చేయండి -అల్లా ఆశీస్సులు పొందండి

## జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట చెరువు కట్ట సమీపంలోని మలకాటి పల్లి వద్ద ఉన్న మద్రాసాలో శనివారం నాడు అనాధలకు,పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, గ్రామాల నుండి, మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజన్లు, నిరుపేదలు వికలాంగులు ప్రభుత్వం ద్వారా ఎటువంటి ఆదరణ లేని వారు పింఛన్లు రానివారు హాజరయ్యారు, వీరికి,1000, 500, రూపాయలు, నగదును అందజేయడంతో పాటు అనారోగ్యంతో ఉన్న బాధితులకు ఆయుర్వేద మందులు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురసానిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న అభాగ్యులను పేదలను వృద్ధులను ఆదరించి వారికి దానం చేయాలని పేదల కష్టాలను అర్థం చేసుకోవాలని కులమతాలకు అతీతంగా దానధర్మాలు చేయడం వల్ల ఆ భగవంతుని (అల్లా) ఆశీస్సులు మీ వెంట ఉంటాయని ఆయన అన్నారు దాతల సహకారంతో ఆ అల్లా దయవల్ల నా తుది శ్వాస వరకు ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని అన్నారు.ప్రతిరోజు ఐదు పూటల దైవ ప్రార్థన చేస్తూ మంచి నడవడికతో మానవతా విలువలు పెంపొందించేలా సమాజంలో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుకూర్మియా, ఇ మాములు మౌజన్, వృద్ధులు అనాధలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రి లో పోస్టుమార్టం రూమ్ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులకు నిలయమై సిబ్బందికి రోగులకు ఇబ్బందికరమైన పరిస్థితిని రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వీరి ఆదేశాలు మేరకు శనివారం వార్డు మెంబర్ భర్త తులసి సురేష్ బాబు మరియు రంగసముద్రం పంచాయతీ సిబ్బంది ఆ పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చిమొక్క లను తొలగించి శుభ్రపరిచారు. కోరిన వెంటనే స్పందించిన పంచాయతీ వారికి పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ ఆదేశాల తో పోరుమామిళ్ళ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దే సందర్భంగా పోరుమామిళ్ళ రేంజ్ లోని కవులకుంట్ల హైస్కూల్ లో శనివారం హెడ్మాస్టర్ శివ కుమార్ అధ్యక్షుతన ఫారెస్ట్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి యోగా చేయడం వలన ఉపయోగాలు రోజు వారి దినచర్య లో యోగ కు సమయం కేటాయించి మంచి ఆరోగ్యం సంపాదించుకోవాలని, అలాగే ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని హెడ్మాస్టర్ శివకుమార్,బీట్ అధికారులు కరుణాకర్,హాసన్ తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి స్కూల్ ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు రమణ,రమణయ్య బీట్ అధికారులు కృష్ణయ్య,మల్లికార్జున, భారతి, రత్నసుభాషిణి,సుజాత ఉపాధ్యాయులు మస్తాన్,మహాలక్ష్మి పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణదేవరాయ నిత్య అన్నదాన క్షేత్రం ప్రారంభం

## పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



అన్నిదానాలలో అన్నదానము గొప్పదని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. కడప జిల్లా బ్రాహ్మం గారుమఠం లోని శ్రీ కృష్ణదేవరాయ బలిజ కాపు తెలగా నిత్య అన్నదాన కార్యక్రమము శనివారము ప్రారంభించారు. ముఖ్య అతిధిగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరము డాక్టర్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం గురించి మరింత విసతృత ప్రచారము జరగవలసి ఉందన్నారు.ఈ కార్యక్రమములో శ్రీ కృష్ణదేవరాయ నిత్య అన్నదాన సత్రము నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన దర్మిశెట్టి శ్రీనివాసులు, గండి ఆంజనేయ దేవస్థానం చైర్మన్ తేజ, కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి రాయల్ పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల జనార్దన్ పాల్గొన్నారు.

# చిత్ర లేఖనంలో రాణించిన విద్యార్థులు


ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు రాణించారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగ పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దీంతో ఆయా తరగతులు చెందిన విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్ని యోగకు చెందిన బోమ్మలు వేయడం జరిగింది. చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు రెడ్డి డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ అభినందించారు. పోటీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాల్గొన్నప్పుడే వారిలో ఉన్న ప్రతిభ అనేది గుర్తించేందుకు వీలు ఉంటుందని ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నైపుణ్యతను ప్రతి విద్యార్థి ప్రదర్శించాలన్నారు. నైపుణ్యత ఉంటేనే ఆయా రంగాల్లో కూడా రాణించేందుకు వీలు ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను ప్రోత్సహించేందుకు వీలు ఉంటుందని చెప్పారు.

# వ్యక్తిత్వ వ్యక్తిత్వ వికాసానికి యోగ పునాది వంటిది- ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఒక దేశం- ఒక ఆరోగ్యం" అనే నినాదంతో ప్రపంచ యోగా దినోత్సవం ఉత్సవాలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియచేశారు. ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికి యోగ ఎలా పునాది వేస్తుందో తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, పట్టణ, దేశ వికాసము కొరకు యోగా సాధన చేస్తూ, సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఉత్తేజపరిచారు. ఫిజికల్ డైరెక్టర్ ఆర్. తేజేంద్ర, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల చేత యోగ సాధన చేయించారు .ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఎంపీడీవో సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-శరీరాన్ని వజ్రం లా మార్చేది యోగ ఒక్కటే

## మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి

ప్రజా భూమి ఒంటిమిట్ట





ప్రతిరోజు యోగ చేయడం వలన శరీరం సంపూర్ణ ఆరోగ్యంగా మారడంతో పాటు వజ్రంలా అవుతుందని ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి అన్నారు శనివారం నాడు ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం దక్షిణ ద్వారం వైపు ఉన్న పార్కులో టీటీడీ అధికారులు ఒంటిమిట్ట మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, తాసిల్దార్ దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, టిడిపి నాయకులు నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, సమక్షంలో మండలంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు ద్వాక్రా మహిళలు, యువకులు యోగా కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీదేవి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అలాగే సకల రోగాల నివారణకు యోగా మంచి కార్యక్రమం అని ప్రతిరోజు యోగా చేయడం వలన శరీరం వజ్రంలా మారుతుందని తెలిపారు ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు రామ నామ స్మరణంచేయించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అలాగే యోగ ట్రైనర్ కృపానంద్ యోగ విశిష్టతను వివరించారు వివిధ ఆసనాలు వేయించి యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం అంతయు జూన్ 21 యోగ చేయించడం ఎంతో శుభ పరిణామం అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రభుత్వం చేపట్టిందని ఎంపీపీ అన్నారు ఈ కార్యక్రమం రాష్ట్ర అంతట జిల్లా కేంద్రంలోనూ నియోజకవర్గం స్థాయిలో ప్రతి ఒక్క చోట నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టడం చాలా అభినందనీయం అని అలాగే ప్రతిరోజు యోగ ఆసనాలు వేసి ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబం మంచి భవిష్యత్తు కోసం బంగారు బాట స్వయంగా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటసుబ్బయ్య, ఒంటి మిట్ట జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకట లక్ష్మమ్మ, డిటి గౌరీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు టిడిపి నాయకులు నల్లగొండ వెంకట సుబ్బారెడ్డి, చెరువు చైర్మన్ గంగిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, రఘురాం రెడ్డి, టిటిడి విజిలెన్స్ అధికారి గంగులయ్య పాల్గొన్నారు ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, బిల్ కలెక్టర్ మల్లేష్, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఆనందం ఆహ్లాదం

## - జనసేన నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేముల



యోగ సాధన తో ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంతో పాటు ఆనందం ఆహ్లాదం ఏర్పడతాయని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర తెలిపారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వి. కొత్తపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలతో కలిసి దాసరి రవిశంకర్ యోగా లో పాల్గొని ప్రసంగించారు. యోగా అనేది నిత్యజీవితంలో ఒక భాగమై అందరి జీవనశైలిగా మారాలని ఆయన తెలిపారు. యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి చురుకు తనంతోపాటు క్రమశిక్షణ పెంపొందించాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తులసి రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మహిళా పోలీస్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు,విద్యార్థులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం పదిలంగా చేసుకోవాలి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రస్తుతం మనం తినే ఆహారం వలన చాలా మందికి సమస్యలు వస్తున్నాయని కాబట్టి ప్రతిరోజు యోగ చేయడం వలన ఆరోగ్యం పదిలంగా చేసుకునేందుకు వీలుంటుందని ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో యోగా చేపట్టారు. కందుల ఓబుల్ రెడ్డి ఐటీఐలో విద్యార్థులకు ఆసనాలు, ధ్యానం, ప్రాణాయమం మీద యోగా నిపుణులు సుష్మా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగంధ్ర-2025 నిర్వహించినట్లు చెప్పారు. యోగ అనేది మన దేశానికి వారసత్వంగా వస్తున్నట్లు చెప్పారు. భారతీయ జీవన విధానంలో ఒక భాగం అన్నారు. ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత, దేహ దారుఢ్యం లభిస్తాయని చెప్పారు. ఆయా పాఠశాలలో చేపట్టిన యోగా కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది ప్రభాకర్ నాయుడు, చంద్రశేఖర్, అమరనాథ రెడ్డి, ఉత్తమరెడ్డి, వెంకట రెడ్డి, విజయభాస్కర్ లతో పాటు సుష్మ భర్త ప్రసాద్ రెడ్డి, బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకుడు రఘునాథరావు పాల్గొన్నారు. అనంతరం యోగ ట్రైనర్ సుష్మ ను మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.

# దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వితరణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ముద్దనూరురోడ్డు సమీ పంలో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన మేడం నరసింహులు గుప్తా పంచమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఔషధ నియంత్రణఅధికారి సంధ్యారెడ్డి, డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘంసభ్యులతో కలిసి గుప్తా చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాలు మౌనం పాటించారు. అనంతరం దినేష్ గుప్తా అంద జేసిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాం గుల కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మేడం నరసింహుల గుప్తా చిరస్మనీయుడు అని, ఆయనను చూసి అదే బాటలో పయనిస్తూ చిన్న వయసులోనే సేవ తత్పరత దినేష్ గుప్తా అలవర్చుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా . ఇ రి కి రెం డ్డి రఘునాథరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, రొటేరియన్ బింగి రామ్మోహన్, జగదీష్ మెడికల్స్ రాజా, అవోపా అధ్యక్షులు మేడా సాయిబాబా, సత్యసాయి సేవా సమితి సుబ్రమణ్యం, జనార్ధన్, శివ, పగడాల సురేంద్రబాబు, బాబ్ జాన్, కడప జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నరసిం హమూర్తి, పులివెందుల, జమ్మలమడుగు అసోసి యేషన్ సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి: ఆర్డీవో చిన్నయ్య

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి అని ఆర్డిఓ చిన్నయ్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర, నీరు మీరు పథకంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించే మొక్కలు నాటే కార్యక్రమానికి ఆర్డిఓ చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డు లో ఉన్న వైయస్సార్ క్రీడా ప్రాంగణంలో ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ రాముడు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పర్యావరణం కాపాడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలని, అదే బాధ్యతాయుతంగా ప్రతిరోజు నాటిన మొక్కలకు నీరు పోస్తుండాలన్నారు. చెట్లు కాలుష్యాన్ని తగ్గిం చడమే కాకుండా వర్షాలు పడటానికి కూడా దోహదపడతాయన్నారు. అనంతరం ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ రాముడు లు సచివాలయ సిబ్బంది ద్వాక్రా యానిమేటర్లతో కలిసి చీపురు చేతపట్టి క్రీడా మైదానంలోని చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పురపాలక సంఘ,వార్డు సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్వాసపై ధ్యాసే యోగ - యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం

## ప్రతి ఒక్కరికి జీవితంలో యోగ ఒక భాగం కావాలి

## టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు

ప్రజాభూమి పులివెందుల టౌన్






శ్వాస మీద ధ్యాసే యోగా అని, యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామరెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని వైయస్సార్ స్టేడియంలో ఏర్పాటు చేసిన యోగా గురువు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, యోగ చేయడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరమని, ఉన్న రోగాలు కూడా నయమైయుతాయన్నారు. నిత్యం తెల్లవారుజామునే యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రస్తుతం రసాయనిక ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులు తిని మానవుడు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ రోగాల బారి నుండి కాపాడుకునేందుకు యోగా దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. గురువుల పర్యవేక్షణలోనే యోగాసనాలు వేయాలన్నారు. మానసిక ఒత్తిడి నుండి తట్టుకునేందుకు యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ దివ్య చర్యలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. యోగ శరీర సౌలభ్యాన్ని, బలాన్ని, నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. మానసిక శాంతి, ఒత్తిడి ఆందోళనను తగ్గించి మానసిక స్పష్టతను యోగా అందిస్తుందన్నారు. అనంతరం యోగ గురువు వెంకటరామిరెడ్డికి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, సా రెడ్డి గంగాధర్ రెడ్డి, తాసిల్దార్ నజీర్ అహ్మద్ ,కమిషనర్ రాముడు, ఆకుల ప్రసాదు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## పంటపల్లిలో వేరుశనగ విత్తనాలు పంపిణీ..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పంటపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలమేరకు, పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డిఆధ్వర్యంలో ఏ.ఓ హరిత కుమారి సమక్షంలో శనివారంరైతులకు వేరుశనగ విత్తనాలును పంపిణీ చేశారు.వేరుశనగ విత్తనాలు కావలసినవారు సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.రైతుల కోసం వేరుశనగ విత్తనాలు పంట వేసే దానికి ప్రభుత్వం సబ్సిడీలో పంపిణీ చేస్తున్నదని అన్నారు.కార్యక్రమంలో నంగా నితిన్ రెడ్డి, ఏ.ఈ.ఓ. అమీర్,మక్కిమహేష్,పూర్ణ,దాము,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుభారతీయ సంస్కృతిలో యోగ అనునది అత్యంత ప్రాధాన్యత కలిగింది.అది జీవన విధానం.. ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో ఇది ప్రదానపాత్ర పోషిస్తుంది అని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు..ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి.రాం దాస్ నాయక్.శర్వాణి.పి డి శ్యామల.దామోదర రెడ్డి.ఓబులేసువీరారెడ్డి రమేష్.. సమీఉల్లా ఉపాధ్యాయులు.. సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం సిఫాని బజార్ నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఈ కార్యక్రమం లో బిజెపి మార్కాపురం ఇంచార్జ్ పీవి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, షరీఫ్, పిచ్చయ్య, శ్రీను, జనసేన వీర మహిళలు మరియు స్థానిక సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కమల హై స్కూల్ నందు అంతర్జాతీయ. యోగ దినోత్సవం


ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం 11వ అంతార్జాతీయ యోగా దినోత్సవం సదర్భంగా స్థానిక తర్లుపాడు రోడ్లో ఉన్న కమలా. హైస్కూలు (సిబిఎస్ఇ) స్కూల్ నందు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా యోగాసనాలు అభ్యసిం చారు. ఉదయం 6.30గం?లకే విద్యార్థులు స్కూలు ప్రాంగణంలో చేరిఉపాద్యాయులుతో కలిసి పలు సూర్యనమస్కారాలు, ప్రణయము, ఆసనాలు అభ్యసించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రజనీష్ మరియు హరిలాల్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వ హించబడింది. ప్రారంభంలో యోగా యొక్క ఉపయాగాలు గురించి పాఠశాల ప్రిన్సిపాల్ డా? స్వరూప్ రంజన్ విద్యార్థులకు వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ.పి.పవన్ కుమార్ గారు మరియు అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి.పి. సింధుజ విద్యార్థులనుద్దేశించి యోగా మన జీవితంలో భాగంగా ఉంటే తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు మన మేధస్సు మరియు శరీరానికి ఎంతో ఉపయోగ కరమని తెలియజేశారు

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం డిఆర్డిఏ పిడి శోభన్ బాబు

ప్రజా భూమి, రామచంద్రపురం



మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల రూపొందించిందని అందులో భాగంగా రామచంద్రాపురం మండలంలో మహిళలను వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బ్యాంకులు సహకరించి విరివిరిగా రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు కోరారు. ఆయన రామచంద్రాపురం మండలంలో పర్యటించారు. ఏపీజీబీ ఆర్ సి పురం, ఏపీజీబీ కుప్పం బాదూరు బ్రాంచ్లకు మేనేజర్లతో చర్చించారు. ముఖ్యంగా మహిళ స్వయం సహాయక సంఘాల కు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంకు లింకేజీ, ఉమెన్ ఎంటర్ప్రైజెస్ పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ రుణాల మంజూరు విషయంగా,బ్రాంచ్ మేనేజర్లలను కోరారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని బ్యాంక్ మేనేజర్లను ఆయన కోరారు. ప్రభుత్వం వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ పెన్యూర్ కింద మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఆయన బ్యాంక్ మేనేజర్లకు తెలియజేశారు.కాబట్టి బ్యాంకర్స్ కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా మహిళా వ్యాపారవేత్తలకు మండలానికి నిర్దేశించిన టార్గెట్ 230 మందికి గుర్తించిన ఔత్సాహిక వ్యాపారవేత్తలను తయారు చేసే దిశలో బ్యాంకర్స్ ప్రముఖ పాత్ర వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఆర్ సి పురం బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ , కుప్పం బాదూరు బ్రాంచ్ మేనేజర్ రాము , ఏపిఎం గురుమూర్తి, సీసీ సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## యోగాతోనే ఆరోగ్యం

ప్రజాభూమి, రామచంద్రపురం



యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘవత భారత దేశానిదేనని సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు తెలిపారు. రామచంద్రపురం మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది యోగ ఆసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఉండడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.వి. సురేష్, సీనియర్ యోగా టీచర్, ఆర్ట్ ఆఫ్ లీపింగ్ సంస్థ మాట్లాడుతూ రోజూ యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, ఎన్. ఎన్. ఎస్. కో-ఆర్డినేటర్ శరవర్ణ కుమార్ పాల్గొన్నారు.

## భాగవత సప్తాహం గురించి వివరించిన తులసిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మున్సిపాలిటీపరిధి లోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో హరిహర భాగవత భక్త సమాజం ఆధ్వర్యం లో భాగవత సప్తాహం కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో 6 వ రోజు రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మి క వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లా డుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లు ఆధునిక మానవుడి పరిస్థితి అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు.ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మి క కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగి స్తాయన్నారు .శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు.ప్రహ్లాదుడు,ధ్రువుడు,అంబరీషుడు,ముచికుందుడు తదితర భక్తుల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అని వివరిం చారు.వ్యాస భగవానుడు మొట్టమొదట తన కుమారుడైన శుక మహర్షి కి భాగవతాన్ని వినిపించారని,తర్వాత శుక మహర్షి ఆధ్వర్యం లో అర్జునిని మనుమడైన పరీక్షిత్తు మహారాజు కలియుగ ఆరంభం లో గంగా నదీ తీరాన భాగవత సప్తాహం నిర్వహించి మోక్ష ప్రాప్తి పొందినట్లు పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని తులసి రెడ్డి చెప్పారు. అంతకు ముందుగా తులసి రెడ్డిని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రాంరెడ్డి తులసిరెడ్డిని దుశాల్వ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసి రెడ్డి లాంటి మేధావులు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ ఆలకించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగ వతులు శ్రీయుతులు వెన్నపూస నారాయణ రెడ్డి,మూలి జయరామ్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి, తేరా పుల్లా రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి ,ఆంజనేయులు,అంకి రెడ్డి, రామి రెడ్డి పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన ఉద్యోగుల బదిలీల పట్ల సంతృప్తి వ్యక్తం

### ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన ఉద్యోగుల బదిలీల పట్ల ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు విబి భాస్కర్ రెడ్డి సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగుల బదిలీల ప్రక్రియపై ఎప్పటికప్పుడు అటు ఉన్నతాధికారులను, ఇటు ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను సమన్వయం చేసుకుంటూ, బదిలీల గురించి తగు సూచనలను జారీ చేస్తూ, బదిలీలకు అత్యంత పారదర్శకంగా జరగడానికి కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎక్కడా కూడా ఏ స్థాయిలోనూ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా బదిలీలు ఇంత పెద్ద ఎత్తున జరగడం అరుదైన అంశము అని తెలిపారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడానికి కృషిచేసిన ప్రత్యేక ముఖ్య కార్యదర్శికృష్ణ బాబు, డైరెక్టర్లకు ఇతర ఉన్నతాధికారులకు కూడా కృతజ్ఞతలు తెలిపినట్లు వారు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా రిటెన్షన్లు, పోస్టింగులు ఇవ్వడం జరిగిందని మా సంఘం ద్వారా సంతృప్తిని తెలియపరుస్తున్నామని తెలిపారు. బదిలీల తర్వాత మా వంతు కర్తవ్యాన్ని శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో ఎక్కడైనా ఉద్యోగులకు పొరపాట్లు తప్పులు జరిగితే మా దిష్టికి తీసుకొని రావాలనని తెలిపారు.తదుపరి ఆ సమస్యలకు పరిష్కార దిశగా ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని తెలిపారు.

## వేలేరుపాడులో ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు





యోగా దినోత్సవం పురస్కరించుకొని వేలేరు పాడు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను సచివాలయ ఆవరణలో శనివారం యోగా క్లాసులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల కల్లా ఆయా కార్యాలయాలు ,పాఠశాలలో ఉపాధ్యాయులు అధికారులు గ్రామస్తులు చేరుకొని, కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగ యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ పరిగణలోకి తీసుకోవటం విశేషంగా కనిపించింది. దినచర్యలో యోగ భాగస్వామ్యం కావాలన్నా పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలను నూటికి 70 శాతం ప్రజలు పాటించే దిశగా నేడు జరిగిన కార్యక్రమం కనిపించింది. ఈ విధంగా మండల కేంద్రమైన వేలేరుపాడు మొదలు అన్ని గ్రామాల సచివాలయాలను పాఠశాలల్లోనూ యోగా కార్యక్రమం అంగరంగ వైభవంగా జన సందోహం మధ్య నిర్వహించారు.

## విశాఖ సాగరతీరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ మహోత్సవం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం





శనివారం విశాఖపట్నం సాగరతీరంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మహా ప్రదర్శనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి

పాల్గొనడం జరిగింది. యోగా అనేది జీవనశైలి. ఆరోగ్యంగా, చురుకుగా, ఆనందంగా జీవించాలంటే యోగా అవసరం అన్నారు. ప్రతి యువతీ యువకుడు రోజుకు ఒక గంట యోగా చేయాలని కోరుతున్నాను. ఇది స్వరాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## కందుల ఓబుల్ రెడ్డి హాస్పిటల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా కార్యక్రమంఎంతోఉత్సాహభరితంగా ,ఉల్లాసభరితంగా జరిగింది .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మార్కాపురం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు , యోగా గురువులు చలపతి రావు శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ మరియు హాస్పి టల్ చైర్మన్ డా .కందుల గౌతమ్ నాగి రెడ్డి ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగులు, పట్టణ పౌరులు , హాస్పిటల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లడుతూ తానూ ఐఏఎస్ పరీక్షలకోసం అధ్యయనం చేస్తున్న పుడు , తీవ్రంగా కృషిచేసే సమయంలో ఏకాగ్రత కోల్పోకుండా ఉండటానికి క్రమం తప్పకుండా యోగా చేసేవాడినని , నా యోగా ధ్యానం , ప్రాణా యామం వల్ల ఏకాగ్రత పెరిగి మరింత చురుగ్గా చదువు కొనేవాడినని తెలిపారు .సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు మాట్లడుతూ పోలీసింగ్ వృత్తి , ఉద్యోగం ఎంతో తీవ్రమైన ఒత్తిడితో కూడుకున్నదని క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడిని అధిగమించి మరింత ఉత్సాహం గా ప్రజలకు సేవ చేయగలుగుతు న్నామని తెలిపారు యోగా గురువులు చలపతి శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యత పెరగడంవల్ల తాను కూడా బిజీగా ఉన్నానని ఎంతో మంది ఉద్యోగస్తులు తల్లిదండ్రులు ఫోన్ల ద్వారా సంప్రదిస్తున్నారని ప్రపం చానికి యోగా ప్రాముఖ్యత తెలియడం గర్వకారణమని తెలియజేసారు . హాస్పిటల్ చైర్మన్ మాట్లడుతూ తనకు చిన్ననాటి నుండి యోగ వ్యాయామం ఆటలు , దేహ ధారుడ్యం పైన ఆసక్తి ఎక్కువని , కందుల ఓబుల రెడ్డి తనతో ప్రతిరోజు ఉదయాన్నే వ్యాయామం చేపించి సంస్కృత పాఠాలు నేర్పించేవారని.గుర్తుచేసుకున్నారు .ఆ మక్కువతో ఇటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా ఏర్పాటుచేస్తున్నామని , గతంలో మారథాన్కా ర్యక్రమాలు ,ప్రపంచ ఉబకాయ దినోత్సవం సందర్భంగా యోగా ప్రాణాయామం ,జుంబా డాన్స్ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశామని , ఒక డాక్టరుగా పౌరుల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో , సమాజ అభివృద్ధి పట్ల అంకిత భావంతో కృషి చేస్తామని, కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన , దిగ్విజయంగా పూర్తి చేసిన హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు .ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ని , ఎస్ఐని యోగా మాస్టర్లను అందరినీ సన్మా నించి , మెమెంటోలు అందజేశారు కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బాగ్స్ ఇవ్వడం జరిగింది 200 మందికి టిఫిన్ పాయసం ఏర్పాటు చేయటం జరిగింది .

## 11వఅంతర్జాతీయయోగా దినోత్సవం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



అంతర్జాతీయ 11 వ యోగా దినోత్సవం పురస్కరించుకుని చంద్రగిరి లోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వారి ఆదేశాల మేరకు ఉదయం 6 గంటలకు పాఠశాల నందు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్.కుమార్, విద్యాశాఖ అధికార్లు ఎస్. లలిత కుమారి, కె భాస్కర్ బాబు, పాఠశాలప్రధానోపాధ్యాయులువెంకటరమణారెడ్డి, పాటు తోవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, యోగా చేయడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ "ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం" అని థీమ్తో యోగా దినోత్సవం జరుపుకుంటు న్నామని తెలియజేశారు. అనంతరం ఎంఈఓ లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకుంటామని,విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాను చేయడం అలవర్చుకోవాలని, తద్వారా మానసికంగాను, శారీరకంగానూ అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఎంఈఓ భాస్కర్ బాబు మాట్లాడుతూ 5000 సంవత్సరాల క్రితం ప్రాచీన భారతదేశంలో యోగ ఉద్భవించినది. ప్రపంచ శ్రేయస్సు మరియు శాంతికి సాధనంగ ప్రపంచవ్యాప్తంగా అవగాహనక ల్పించడానికి ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 2014 లో జూన్ 21 న అంతర్జాతీయంగా యోగ దినోత్సవం ను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాక చంద్రశేఖర్, చంద్రగిరి నియోజక వర్గ ఇన్చార్జ్ ( కన్వీనర్ ) మేడసాని పురుషోత్తం నాయుడు, జనసేన నియోజ కవర్గ ఇంచార్జ్ దేవర మనోహర్, జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి ,బిజెపి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడసాని అన్నపూర్ణ, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు చానంబట్ల ముని లక్ష్మమ్మ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేంద్ర నాయుడు, రామచంద్రపురం మండల ఇంచార్జ్ శంకర్ రెడ్డి, సిఆర్ఎంటిలుపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677